జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 21 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :188 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: పుష్యమి కార్తె సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 11:52 । చంద్రాస్తమయం: 11:44 తిథి: శుద్ధ సప్తమి ఉ. 7:04 వరకు, తదుపరి అష్టమి నక్షత్రం: చిత్త రా. 12:08 వరకు, తదుపరి స్వాతి యోగం: సిద్ధం రా. 10:28 వరకు, తదుపరి సాధ్యం కరణం: వణిజ ఉ. 7:04 వరకు, తదుపరి భద్ర రా. 7:18 వరకు, తదుపరి బవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## తొలి రోజే దుమారం

- నీట్, అయోధ్యలో విరాళాల చోరీ, విద్యార్థుల నిరసనలపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళనలు
- పలుమార్లు వాయిదాపడిన ఉభయ సభలు
- 'ఇండియా'కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి
- తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి

# వాస్తవాలను ప్రజలకు వివరించాలి



- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ.. అది దుష్ప్రచారమే!
- డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉంది

**అమరావతి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలకు - మిగతా3లో




## 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'కు 500 కొత్తవాహనాలు

- పరిశీలించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం

**అమరావతి**

రాష్ట్రంలో మాతా–శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వంం గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా 'తల్లి–బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన, - మిగతా3లో




## కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం

## 'అపార్' తల్లిదండ్రుల ఇష్టం

- సమ్మతి పత్రంలో ఆప్ట్–అవుట్ ఆప్షన్ ఉండాల్సిందే
- ఆ మేరకు సవరణలు చేపట్టాలి
- సీబీఎస్ఈకి ఆదేశాలు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు
- దేశవ్యాప్తంగా ఒడిశా హైకోర్టు తీర్పు అమలుకు నిర్ణయం






## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి

- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

## ఆక్వా కల్చర్ రంగాన్ని ఆదుకోండి



- సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వండి
- ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించండి
- రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయి
- ముగ్గురు కేంద్ర మంత్రులకు వేర్వేరుగా లేఖలు రాసిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్ ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీ దారులకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు లేఖ రాశారు. రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయని వివరించారు. దీనివల్ల రొయ్యల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సీఎం స్పష్టం చేశారు. దేశంలో రొయ్యల మేత కొరతను తీర్చేందుకు, ధరల నియంత్రణకు సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలని కోరారు. 2021లోనూ రొయ్యల మేత తయారీదారులకు పరిమిత స్థాయిలో దిగుమతి చేసుకునేందుకు అనుమతులిచ్చారని - మిగతా3లో



## అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

- వర్షాలు బాగుండాలి
- వర్షాకాల సమావేశాలూ బాగుండాలి
- రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో మోదీ పిలుపు
- "దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం
- వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి.
- 56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు
- రాహుల్‌కు మోదీ చురక

## ఏపీ యువతకు టూరిజం గైడ్స్‌గా అవకాశాలు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

జైపూర్‌లో టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్‌తో మంత్రి



**అమరావతి**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజస్థాన్ లోని జైపూర్‌లో రెండో రోజు పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్ .. టూరిస్ట్ గైడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివద్ధి, యువతకు ఉపాధి కల్పనపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026 వార్షిక బడ్జెట్‌లో పర్యాటక, ఆతిథ్య రంగాలకు విశేష ప్రాధాన్యం - మిగతా3లో

# ‘అపార్’ తల్లిదండ్రుల ఇష్టం

**న్యూఢిల్లీ:** పాఠశాల విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ‘అపార్’(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీల నమోదుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకానికి సమ్మతిని నిరాకరించేందుకు, తప్పుకునేందుకు తల్లిదండ్రులకు అవకాశం కల్పించేలా సవరణలు చేపట్టాలంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కి మార్గదర్శకాలు జారీ చేస్తామంది. నూతన విద్యా విధానం--2020 ప్రకారం కేంద్రం ప్రారంభించిన అపార్ పథకం కింద విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన, జీవితకాల 12--అంకెల ’స్టూడెంట్ ఐడీ’ రూపొందిస్తారు. ఇది విద్యార్థుల అన్ని విద్యాపరమైన రికార్డులకు ఒక డిజిటల్ పాస్‌పోర్ట్‌లా పనిచేస్తుంది. ఇందులో మార్కుల జాబితాలు, డిగ్రీ సరి?టఫికెట్లు, ఇతర విజయాల వివరాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి.




**బలవంతం, రాజ్యాంగ విరుద్ధం...**

అపార్ ఐడీల నమోదు స్వచ్ఛందమేనని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో దీనిని ఆధార్‌తో అనుసంధానించి విద్యార్థులను బలవంతం చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపిస్తూ.. బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు అపార్ ఐడీని తప్పనిసరి చేస్తున్నారని తెలిపారు. పరోక్షంగా విద్యార్థులను ఆధార్ కోసం బలవంత పెడుతున్నారన్నారు. కేవలం ఆధార్, అపార్ ఐడీలు లేవన్న కారణంతో విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం విద్యాహక్కు చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమని వాదించారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం--2023 నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని తెలిపారు.

**కేంద్రం కూడా అభ్యంతరం తెలపలేదు.**

అపార్ సమ్మతి పత్రంలో ‘ఆప్ట్ --అవుట్’ఆప్షన్ స్పష్టంగా ఉండాలంటూ ఒడిశా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ధర్మాసనం ఈ సందర్భంగా సమరి?థంచింది. ఆ తీర్పుపై కేంద్ర ప్రభుత్వం కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేసింది. అదే తీర్పును దేశవ్యాప్తంగా అమలు చేసేలా సీబీఎస్ఈకి మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. డేటా ప్రొటెక్షన్, సమ్మతి వంటి అంశాలపై అభ్యంతరాలను కూడా పరిశీలించాలని కోరుతామంది. ఈ పథకం పూర్తిగా స్వచ్ఛందంగానే ఉండాలని, సమ్మతి పత్రాల్లో తల్లిదండ్రులకు తిరస్కరించే అవకాశాన్ని తప్పనిసరిగా కల్పించాలని తేల్చిచెప్పింది. విద్యార్థుల డేటా గోప్యత, తదితర అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరపాలని సీబీఎస్ఈని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

**ప్రతి దాన్నీ అనుమానించొద్దు...**

దేశంలో జరిగే ప్రతీ పరిణామాన్ని అనుమానపు దృష్టితో చూడొద్దని సుప్రీంకోర్టు హితవు పలికింది. విద్యార్థుల విద్యా ప్రణాళిక, రికార్డుల నిర్వహణ కోసం ఒకే విశిష్ట గుర్తింపు తీసుకురావడం మంచి పరిణామమేనని, దీనిని స్వాగతించాలని అభిప్రాయపడింది. దేశంలో డేటా భద్రతా చట్టం అమలులో ఉందని, ఎవరూ దానిని ఉల్లంఘించడానికి వీల్లేదని వ్యాఖ్యానించింది. అయితే, సేకరించిన విద్యార్థుల డేటాను ఏ ఉద్దేశం కోసం తీసుకున్నారో, ఆ విద్యా సంబంధిత అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది.

# తొలి రోజే దుమారం

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజు సమావేశాలు విపక్షాల నినాదాల హోరులో కొట్టుకుపోయాయి. ఎలాంటి చర్చలు జరగకుండానే లోక్‌సభ, రాజ్యసభలు సోమవారం అర్ధ?ధంతరంగా ముగిసి మంగళవారానికి వాయిదాపడ్డాయి. ప్రతిష్టాత్మక నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, అయోధ్య రామ మందిరంలో కోట్ల రూపాయల విరాళాల చోరీ, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ తదితర కీలకాంశాలపై చర్చ చేపట్టాలంటూ విపక్ష పార్టీల నేతలు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభల్లో తొలిరోజే ప్రతిష్టంభన నెలకొంది. ‘ఇండియా’కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ సమయం వృథాగా ఖర్చయిపో యాయి. సభాకార్యకలాపాలకు విపక్ష సభ్యులు అడ్డుతగలడంతో లోక్‌సభ, రాజ్యసభలు తలో ఆరుసార్లు వాయిదాపడ్డాయి. ఉభయ సభాపతులు ఇరుసభలను మంగళవారానికి వాయిదావేశారు.



**ఆరంభం నుంచే అట్టుడికిన లోక్‌సభ..**

ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే మరణించిన మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వివిధ అంశాలపై చర్చ కోరుతూ వెంటనే నినాదాలు చేశారు. సభ నినాదాలతో నడవదని, సభ్యులు తమ స్థానాల్లో కూర్చొని సభా కార్యక్రమాలకు సహకరించాలని స్పీకర్ బిర్లా విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీసహా పలు ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేచి ముందుకొచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నినాదాలతో లోక్‌సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభ్యులను శాంతించాలని మరోమారు కోరారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు కొనసాగడంతో మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభం అయ్యాక విపక్షాల ఆందోళన కొనసాగడంతో వాయిదాల పర్వం కొనసాగి, చివరికి సభ మంగళవారానికి వాయిదా పడింది.

**రాజ్యసభలోనూ వాయిదాల పర్వం..**

రాజ్యసభలో పత్రాల సమర్పణ, నూతన సభ్యుల ప్రమాణస్వీకారం, మృతిచెందిన సభ్యులకు సంబంధించిన సంతాప తీర్మానాల అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వెంటనే రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశాన్ని ప్రస్తావించారు. “జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థుల గొంతు ప్రభుత్వం నొక్కేస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యపై చర్చ జరగాల్సిందే. జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ప్రభుత్వం బలప్రయోగం, లాఠీఛార్జి చేస్తోంది. వారి గొంతును అణచివేస్తోంది”అని ఖర్గే అన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై అధికార కూటమి ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా పరిస్థితి అలాగే కొనసాగింది. జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయోధ్యలోని రామమందిరంలో కోట్ల రూపాయల విరాళాలను చోరీచేసిన ఉదంతంపై చర్చ జరపాలని పట్టుబట్టారు. ఈ డిమాండ్లు, నినాదాల నడుమ సభ మంగళవారానికి వాయిదా పడింది.

**లోక్‌సభ ముందుకు జడ్జీల బిల్లు..**

ఇంతటి నినాదాల హోరులోనూ ప్రభుత్వం లోక్‌సభలో ఒక బిల్లును విజయవంతంగా ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు గతంలో జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించిన బిల్లును లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు.

# అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

**న్యూఢిల్లీ:** ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, అదేమాదిరి వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. “రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అప్పుడు అందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయి. ఇదే ఆశతో ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుందాం. అదే విధంగా ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సైతం ఫలప్రదంగా సాగాలనీ కోరుకుందాం. సభలో నిర్మాణాత్మక చర్చల ద్వారా దేశ ప్రగతికి, ప్రజా సంక్షేమానికి దోహదపడాలి. రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞులైన ఎంపీల విజ్ఞానం దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలి. బలమైన వాదనలు ఉన్నప్పుడు ప్రశాంతంగా మాట్లాడినా మన గళాన్ని సమర్థవంతంగా వినిపించవచ్చు”అని మోదీ చెప్పారు. “దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం. వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి. గడిచిన నెల రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాల్లో అసాధారణ మైలురాళ్లను భారత్ అధిగమించింది. భారతీయ వ్యోమగామి గత ఏడాది వర్షాకాల సమావేశాల ముందు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈసారి వర్షాకాల సమావేశాలకు ముందు భారతీయ అంకుర సంస్థ స్కైరూట్ ప్రయోగించిన విక్రమ్--1 రాకెట్ విజయవంతంగా గగనతలంలోకి వెళ్లింది. భారతీయ యువత ఆశలు, ఆశయాలకు నింగిలాగా ఎలాంటి హద్దుల్లేవనడానికి ఈ విజయమే నిదర్శనం”అని మోదీ కొనియాడారు.



**7.7 శాతం వృద్ధిరేటు...**

“పశి?చమాసియాలో యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువులు, రసాయనాల దిగుమతులపై తీవ్ర ప్రభావం పడినప్పటికీ భారతదేశం 7.7 శాతం వృద్ధిరేటును నమోదుచేసింది. ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం దేశానికున్న అపారమైన శక్తికి నిదర్శనం”అని మోదీ అన్నారు.

**56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు**
**రాహుల్‌కు మోదీ చురక**

స్కైరూట్ సంస్థ విజయం గురించి మాట్లాడుతూ రాహుల్ గాంధీనుద్దేశిస్తూ మోదీ పరో క్షంగా వ్యంగ్య వ్యాఖ్యలుచేశారు. యువకులు ఎంతో సాధిస్తున్నారని, రాహుల్ 56 ఏళ్లు వచ్చినా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారనే అర్థం ధ్వనించేలా మోదీ పరోక్షంగా చురకలంటించారు. “అంతరిక్షంలో అద్భుతం సృష్టించిన స్కైరూట్ అంకురసంస్థలోని బృంద సభ్యుల సగటు వయస్సు కేవలం 28 ఏళ్లు మాత్రమే. యువత అద్భుతాలు చేస్తోంది. నేనిక్కడ 56 ఏళ్ల యువకుడి(రాహుల్) గురించి మాట్లాడటం లేదు. 28 ఏళ్ల వయస్సున్న దేశీయ యువతే అంతరిక్షంలో భారత జెండాను ఎగరేసింది”అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రైవేట్ రంగానికి కల్పించిన సంస్కరణల వల్లే సాహసోపేతమైన విజ యాలను యువత సాధిస్తోందని మోదీ అన్నారు.


## కోరలు చాస్తున్న పేదరికం




దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018-19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024-25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్ఎల్ఎం) డేటా ఆధారంగా ‘డాన్’ పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో ‘కోల్పోయిన దశాబ్దం’గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది.

పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి



నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ ‘పార్లమెంట్ ముట్టడి’కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

## జగన్నాథుడి ఆభరణాల లెక్కింపు పూర్తి!

పూరి: ఒడిశా పవిత్ర పుణ్యక్షేత్రం పూరి జగన్నాథుడి ఆభరణాల భాండాగారం రత్నభాండార్ ప్రత్యేక లెక్కింపు పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. అంతర్జాతీయ ప్రఖ్యాత పూరి జగన్నాథ యాత్ర ముగిసి జగన్నాథ, బలభద్రులు ఇద్దరు గుండిచ దేవస్థానంలోకి ప్రవేశించిన తరువాత ఈ ప్రత్యేక పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఒడిశా ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయంలోని వేర్వేరు పండుగల నేపథ్యంలో రత్నభాండార్ ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని మే నెల 23వ తేదీన నిలిపివేసిన విషయం తెలిసిందే. గత నెలలో స్నాన పూర్ణిమ సందర్భంగా ఉత్సవమూర్తుల నుంచి తొలగించిన ఆభరణాల లెక్కింపు, బరువు తూచడం వంటివి చేశారు. ‘రాహు రేఖ’, బంగారు ‘చితా’, వెండి ‘రసిక’ఆభరణాలతోపాటు విగ్రహాలకు సంబంధించిన ఇతర ఆభరణాలను కూడా లెక్కించామని, శ్రీ జగన్నాథ్ దేవాలయ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన అడ్మినిస్ట్రేటర్ అరబింద పాధే తెలిపారు. “డిజిటల్ డాక్యుమెంటేషన్‌లో భాగంగా లెక్కింపు, బరువు తూచే ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశాం”అని ఆయన తెలిపారు. ఆభరణాల్లోని రత్నాలు, ఇతర విలువైన రాళ్లను నిపుణులు పరిశీలించారని, తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రామాణిక ప్రక్రియకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియ పూర్తిచేసినట్లు రత్నభాండార్ పరిశీలన కమిటీ అధ్యక్షులు జస్టిస్ (రిటైర్డ్) బిశ్వనాథ్ రథ్ తెలిపారు. దేవాలయానికి సంబంధించి రెండు రత్నభాండార్‌లు ఉంటే అందులోని బయటి భండాగారం లెక్కింపు ప్రక్రియ ప్రస్తుతం పూర్తవగా లోపలి దాని లెక్కింపు కొనసాగుతున్నట్లు మరో అధికారి తెలిపారు.

# పట్టణ ప్రజలకు తుంగభద్ర కాల్వ నుండి త్రాగునీరు అందించండి

: సిపిఐ

**గుంతకల్లు జులై 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ప్రజలకు తుంగభద్ర కాల్వ నుండి సాగునీరు అందించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గుంతకల్లు సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో తుంగభద్ర మరియు హంద్రీనీవా కాల్వ పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మహేష్,సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో రెండు లక్షల పైబడి ప్రజలు ఉన్నారు. ప్రతి సంవత్సర ము కృష్ణా జలాలు ద్వారా త్రాగునీరు అందించేవారు. ఈ సంవత్సరం కృష్ణా జలాలు రావడం అయోమ యంగా ఉంది. అందువలన తుంగభద్ర కాలువ నుండి ( జి బి సి) 0. నుండి త్రాగు నీరు అందివ్వాలని సిపిఐ, ఇతర రాజకీయ నాయకు లందరూ కూడా ముఖ్యమం త్రిని కోరగా త్రాగునీరు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించినట్లు సమాచారం అందింది. అదేవిధంగా జి బి సి నుండి గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్ కు 120 క్యూసెక్కుల నీరు ఇవ్వాలని ఉన్నది. కానీ నీరు ఉరవకొండ కే సరిపోవ డం తో గుంతకల్లు కు రావడం లేదు. కాబట్టి కాలువల పరిశీలన చేసి కాల్వ గట్టును బలోపేతం చేసి, నీరు వదలాలని , తుంగభద్ర నీరు గుత్తి సబ్ బ్రాంచ్ కెనాల్‌కు వదలాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు ఆరోగ్యానికి భయపడి, ఫిల్టర్ వాటర్ కొనే శక్తి లేకున్నా, వంటకు, త్రాగునీరు కోనుకొని వాడు తున్నారు. ప్రజలు త్రాగడానికే డబ్బులు ఖర్చు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మున్సిపల్ రిజర్వాయర్కు చుట్టూ ఫినిషింగ్, జంగిలి వర్క్, చుట్టూ రోడ్డు, చుట్టూ లైటింగ్, మరియు వాచ్మెన్ల సిబ్బందిని సంఖ్యను పెంచి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షాన మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని సిపిఐ పట్టణ పార్టీగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, వ్యవసా య కార్మిక సంఘాశీ జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, సీపీఐ పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీన, ఏఐటియుసి మండల సహాయ కార్యదర్శి మల్లయ్య, నాయకులు ఆటో అంజి, క్రాంతి మొదలగురు పాల్గొనడం జరిగింది.




# ఎస్సీ నియోజకవర్గంగా పులివెందుల?

**కడప :** పులివెందుల పేరెత్తగానే వైఎస్ ఫ్యామిలీ గుర్తుకొస్తుంది. రాజశేఖర రెడ్డి డబుల్ హ్యాట్రిక్, జగన్ మోహన్ రెడ్డి హ్యాట్రిక్ విజయాలు సాధించిన అసెంబ్లీ స్థానం ఇది. ఇక్కడ 1978 నుంచి వైఎస్ ఫ్యామిలీదే హవా. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ ఒక్కసారి కూడా పసుపు జెండాను ఎగరేయలేకపోయింది. వైఎస్ కుటుంబానికి కంచుకోట లాంటి ఈ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీ చేయలేని పరిస్థితులు ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్ కుటుంబానికి కంచుకోట. 1978 నుంచి ఇక్కడ వైఎస్ కుటుంబ సభ్యులే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. రాజశేఖర రెడ్డి ఆరుసార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా గెలవగా.. 2011లో జరిగిన ఉపఎన్నికలో ఆయన సతీమణి విజయమ్మ గెలిచారు. వైఎస్ జగన్ ఇక్కడి నుంచి హ్యాట్రిక్ సాధించారు. రాజశేఖర రెడ్డి సోదరులైన పురుషోత్తం రెడ్డి, వివేకానంద రెడ్డి కూడా ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా పని చేశారు. 1983 నుంచి ఇప్పటి వరకూ టీడీపీ పులివెందులలో ఒక్కసారి కూడా గెలవలేకపోయింది.

అయితే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అసలు పులివెందుల నుంచి వైఎస్ జగన్, ఆయన కుటుంబీకులు పోటీ చేసే పరిస్థితి లేకపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. దీనికి వారు ఓ కారణాన్ని బలంగా చెబుతున్నారు. అదే నియోజకవర్గాల పునర్విభజన. 2029 నాటికి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే.. ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. అదే సమయంలో నియోజకవర్గాల స్వరూపం, రిజర్వేషన్లు మారతాయి. ఈ క్రమంలోనే పులివెందుల నియోజకవర్గంలోనూ మార్పులొస్తాయని.. ఇది ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారొచ్చని లేదంటే అసలు నియోజకవర్గమే లేకుండా పోవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న పుంగనూరు నియోజకవర్గానికి కూడా ఇదే పరిస్థితి ఎదురు కావచ్చని చెబుతున్నారు.దీనికి 2008 డీలిమిటేషన్‌కు సంబంధించిన ఉదాహరణలు కూడా ప్రస్తావిస్తున్నారు. 2004 ఎన్నిల వరకు కడప జిల్లాలోని బద్వేల్ నియోజకవర్గం జనరల్ స్థానంగా ఉండేదని.. కానీ పునర్విభజన తర్వాత ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారిందని గుర్తు చేస్తున్నారు. ఆ డీలిమిటేషన్‌లో కావలి నియోజకవర్గం రిజర్వేషన్ మారలేదు. కానీ ఆ నియోజకవర్గం భౌగోళిక స్వరూపం మారింది. కావలి పరిధిలోని వింజమూరు, దత్తలూరు మండలాలను ఉదయగిరి నియోజకవర్గంలో చేర్చారు. అప్పటి అల్లూరు నియోజకవర్గంలోని అల్లూరు, దగదర్తి మండలాలను కావలిలో చేర్చారు. ఫలితంగా ఉదయగిరి నియోజకవర్గంలో మండలాల సంఖ్య 8కి పెరిగింది. రాజకీయ ప్రయోజనాల కోసం కావలికి 10 కి.మీ.లో ఉండే జలదంకి మండలాన్ని (గతంలో అల్లూరు నియోజకవర్గంలో ఉండేది) తీసుకెళ్లి ఉదయగిరి నియోజకవర్గంలో కలిపారు. 2009కి ముందు చిత్తూరు పార్లమెంట్ జనరల్ స్థానంగా ఉండేది. డీలిమిటేషన్ తర్వాత అది ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారింది. 2009 ఎన్నికలకు ముందు జరిగిన డీలిమిటేషన్ ప్రక్రియలో టీడీపీకి బలంగా ఉన్న స్థానాల్లో చాలా మార్పులు జరిగాయని.. అధికార కాంగ్రెస్‌కు అనుకూలంగా పునర్విభజన ప్రక్రియ జరిగిందని.. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి కూడా డీలిమిటేషన్ ప్రక్రియను తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుఅయితే నియోజకవర్గాల పునర్విభజన జరగడం అనేది పూర్తిగా పార్లమెంట్ చేతుల్లో ఉంది. 2026 ఏప్రిల్‌లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే రాజ్యాంగ సవరణకు అవసరమైన మెజార్టీ రాకపోవడంతో ఈ బిల్లు ఆమోదం పొందలేదు. జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసేందుకు ఎన్డీయే సర్కారు ప్రయత్నించే అవకాశం ఉంది.




# పొత్తులకు వైసీపీ ప్రయత్నాలు

**విజయవాడ :** జగన్ వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సిద్ధమవుతున్నారా? అంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎప్పుడూ దేనినీ తోసిపుచ్చలేం. ప్రచారమని ఇప్పుడు అనుకున్నా.. బలమైన ప్రత్యర్థిని మట్టికరిపించాలంటే తన బలగాన్ని కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. అదే యుద్ధనీతి. రీతి కూడా. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అయితే కూటమి పాలనపై వామపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. చంద్రబాబు పాలనపై విరుచుకుపడుతున్నాయి. అలాగే ప్రతి సమస్యపై పోరాడుతున్నాయి. మరొకవైపు కూటమి లో జరుగుతున్న ప్రతి ఘటనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎర్రదండు కార్యక్రమాలను రూపొందిం చుకుంది కూటమిలో బీజేపీ ఉండటంతో సహజంగానే వామపక్షాలు జగన్ కు చేరువవుతాయంటున్నారు. అలాగని జగన్ కూడా బీజేపీకి దూరం కాదు. కానీ ప్రత్యక్షంగా పొత్తు లేదు కాబట్టి వైసీపీతో కలసి నడవటానికి ఎర్రన్నలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీపీఐ నేత రామకృష్ణ ఇటీవల కాలంలో పదే పదే విమర్శలు చేయడం, సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సయితం ప్రతి అంశంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగేఇక సీపీఎం తొలి నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగానే గళం విప్పుతూనే ఉంది. ఈ రెండు పార్టీలతో కలసి జగన్ వెళతారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకూ జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వచ్చారు. వామపక్షాలు మాత్రం ఒకసారి పవన్ తో కలసి పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఆ మాట కొస్తే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వామపక్షాలకు ఇప్పటి వరకూ ప్రాతినిధ్యం లేదు. అయితే జగన్ కు తన బలం, బలగంపై అపార నమ్మకం ఉంది. ఒంటరిగానే పోటీ చేయాలన్న తపన ఉంది. కానీ కూటమిని ఎదుర్కొనాలంటే ఓటు బ్యాంకు లేకపోయినా గట్టి వాయిస్ ఉన్న వామపక్ష పార్టీలు తోడుగా నిలిస్తే కొంత రాజకీయంగా ఉపయోగం ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ లేకపోయినా వామపక్షాలతో జగన్ పొత్తు పెట్టుకునే అవకాశాలు మాత్రం కొట్టిపారేయలేం.వైసీపీ గత ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. 151 స్థానాల నుంచి 11కు పడిపోయింది. దీనికి కారణాలు ఏంటన్నవి అందరికీ తెలిసినా.. వైసీపీకి మాత్రం ఇంకా బోధపడలేదు. దీంతో ఇటు పార్టీలోను, అటు నాయకుల్లోనూ మార్పు కనిపించడం లేదన్న వాదన ఉంది. వాస్తవానికి ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు కామనే అయినా.. కారణాలు తెలుసుకుని ముందుకు సాగాల్సిన అవసరం పార్టీలపై ఉంటుంది. వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత లేదా పుట్టబోయే వ్యతిరేకత తమకు మేలు చేస్తుందని వైసీపీ నాయకులు అంచనా వేసుకుంటున్నారు. వాస్తవానికి ఇది పార్టీ అధిష్టానంలోనే ఉంది. అందుకే క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే దారిలో నడుస్తున్నారు. దీంతో వైసీపీలో సరైన దిశానిర్దేశం లేకుండానే నాయకులు ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ పుంజుకునే విషయంలో ఇంకా వెనుక బడే ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా నియోజకవర్గాల స్థాయిలో పార్టీకి భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే వైఖరి పార్టీకి కలిసి రాకపోగా.. వివాదాలకు కేంద్రంగా మారుతోంది. దీనిని సరిచేయాల్సి పార్టీ అధిష్టానం కూడా మౌనంగానే ఉండడం గమనార్హం. అంతా నేతలే చూసుకుంటారులే అనే ధోరణి అవలంభించడంతో పరిస్థితి ఇబ్బందిగానే ఉందన్నది పార్టీకి తెలిసినా.. నాయకులకు ఎలాంటి దిశానిర్దేశం చేయడం లేదు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో కేవలం నలుగురైదుగురు నాయకులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు.సీమలో కూడా కేవలం ఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే వాయిస్ వినిపిస్తున్నారు. ఇక, ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణాలో ఒకరిద్దరు కూడా తక్కువగానే ఉన్నారు. గుంటూరులో అయితే.. అంబటి రాంబాబు కేంద్రంగానే వైసీపీ రాజకీయాలు సాగుతున్నాయి. ఇలా.. చేయడం వల్ల పార్టీపరంగా వచ్చే ఇమేజ్ మాట ఎలా ఉన్నా.. పోతున్న ఇమేజే ఎక్కువగా ఉంది. దీంతో రాజకీయంగా వైసీపీ పుంజుకోవడం కూడా కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది. మొత్తంగా ఈ రెండేళ్లలో పార్టీ పెద్దగా పుంజుకున్నది అయితే లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలి

- దాక్యుమెంట్ రైటర్ ఆందోళన

ఈ జీవోతో దస్తావేజులేఖరులు జీవనోపాధి కోల్పోతున్నారు,జీవోను తక్షణమే నిలిపివేయాలి



**ఎమ్మిగనూరు జులై 20(ప్రజా జ్యోతి ):**స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ కార్యకలాపాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని జీవో నెంబర్ 396 ను విడుదల చేసింది. ఈ జీవో అమలు అయితే ప్రజల ఆస్తుల కు సరైన రక్షణ ఉండదు. అంతేకాకుండా ఈ కార్యకలాపాలు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లడంతో ఇష్టారాజ్యమవుతుంది. అందువలన ఈ జీవో నెంబర్ 396 ను వెంటనే కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల అధ్యక్షుడు నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు అనగా 20-0 7 -2026 తేదీన ఉదయం 11. 00 గంటలకు ఎమ్మిగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో వెంకటేశు భీమ్ రెడ్డి, సత్యన్నా, ప్రసాద్, చిన్న బాబు, తిమ్మన్నా, సోమేశ్ యాదవ్, సత్యరెడ్డి, అజాద్, మల్లి, చంద్ పీరా, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి

- ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య



**దువ్వూరు,జులై20 ( ప్రజా జ్యోతి )** ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న పిఆర్సి,డిఎ,సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన్నారు.మండలంలోని ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఉపాధ్యాయుల చేత ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ఆఫ్ లైన్ విధానంలో టెట్ నిర్వహించాలని కోరారు. 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని,12 వ పిఆర్సీ కమిటీ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానము అమలు జీవో విడుదల పట్ల ఎస్ టి యు పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిలు యనమల సుబ్రహ్మణ్యం, రామ్మోహన్,రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర బాబు, ఎస్టియు సీనియర్ నాయకులు రమేష్ బాబు, రామయ్య, నాగేంద్ర, దుర్గా ప్రసాద్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటిపై నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కి వైకాపా నాయకులు ఫిర్యాదు



**గుంతకల్లు జూలై 20 (ప్రజా జ్యోతి):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణ ప్రజల త్రాగునీటి విషయంలో ఎస్ ఎస్ ట్యాంకు వద్ద మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ఖండిస్తూ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ గత 100 రోజుల్లో మున్సిపల్ ఎస్ఎస్ త్రాగునీటి రిజర్వాయర్లో మూడు మృతదేహాల లభ్య మైన విషయం అందరికీ తెలిసిందే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్ఎస్ త్రాగునీటి రిజర్వాయర్లో మూడో మృతదేహాలు లభ్యం కావడం చాలా దారుణమైన సంఘటన అన్నారు. గతం లో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యం లో రెండు రోజులకు ఒకసారి మూడు రోజులకు ఒకసారి గుంతకల్లు పట్టణ ప్రజలకు త్రాగినీరు అందించే టువంటి సౌకర్యం ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుంతకల్లు పట్టణ ప్రజలకు త్రాగనీరు ఎనిమిది రోజుల నుంచి పది రోజుల కు వచ్చేటువంటి దుస్థితి ఏర్పడిందన్నారు. గుంతక ల్లు పట్టణ ప్రజలు త్రాగు నీరు లేక తీవ్రమైన ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గుంతకల్లు రిజర్వాయర్ కు గతంలో తుంగభద్ర నదీ జలాల ద్వారా త్రాగునీరు వచ్చేదన్నారు. తుంగభద్ర జలాల ద్వారా గుంతకల్లు రావాల్సిన నీటి కేటాయిం పులను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. కేవలం కృష్ణా జలాలు పైన ఆధారపడ డంతో గుంతకల్లుకు తీవ్ర మైనటువ నీటి ఇబ్బందులు ఏర్పడే అవకాశం అధికంగా ఉందన్నారు. ఒకపక్క నీరు లేక గుంతకల్లు పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బం దులు ఎదుర్కొంటున్నటు వంటి సమయంలో 100 రోజులు గడవక ముందే మూడు మృతదేహాలు ఎస్ఎస్ ట్యాంక్ లో లభ్యం కావడంతో పట్టణ ప్రజలు నీరు తాగడానికి మరియు ఉపయోగించడానికి నిరాశ చూపుతున్నరన్నారు. ఎస్ ఎస్ ట్యాంకులో అదనంగా 20 మందిని వర్కర్స్ ని తీసుకున్నప్పటికీ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. జంగల్ క్లీనింగ్ పేరుతో మున్సిపల్ నిధు లను దుర్యోగం చేశారన్నా రు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మున్సిప ల్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రజలకు స్పష్టమైన శుభ్రమైన త్రాగునీరు అందిం చాలని ఆర్డీవో ని వారు కోరారు. లేనిపక్షం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజల ను కలుపుకొని భారీ స్థాయి లో మున్సిపల్ కార్యాల యం ముట్టడి నిర్వహిస్తా మని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఎండీర్ ఖలీల్, పార్టీ సీనియర్ నూర్ నిజాన్ని, మహాదేవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఫైన్ మాబు, పట్టణ ఉపాధ్యక్షు డు నవిన్,అనుబంధ విభాగాల నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు యాదవ్, సాయి పోగు వీరేష్, అబ్దుల్ బాసిత్, జన్నే మస్తాన్, నల్లప్ప,ఖరీం ఖాన్, రాశేఖర్, వార్డ్ ఇంచార్జ్ శేఖర్, ఫయాజ్,చంద్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు ఘటనలో మహిళ జాకెట్ చింపారన్నది అవాస్తవం

: డిఎస్పి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 20 (ప్రజా జ్యోతి)**కడప జిల్లా బద్వేలు పట్టణంలోని మార్తోమా నగర్‌లో మూడు సెంట్ల ఇంటి స్థలం విషయంలో బద్వేలుకు చెందిన పిన్నం వెంకటయ్య మరియు ప్రొద్దుటూరుకు చెందిన అయ్యావారమ్మ మధ్య కొంతకాలంగా భూ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో జూలై పద్దెనిమిదవ తేదీ సాయంత్రం పిన్నం వెంకటయ్యకు, ఆ స్థలాన్ని అయ్యావారమ్మ వద్ద కొనుగోలు చేసినట్లు చెబుతున్న కడపకు చెందిన బొజ్జా తిరుమలేష్ తదితరులకు మధ్య వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే బద్వేలు పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను అక్కడి నుంచి పంపించి శాంతిభద్రతలను పునరుద్ధరించారు. ఈ ఘటనపై బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఒక మహిళ జాకెట్ చింపి అవమానించారంటూ కొన్ని ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారం చేస్తున్నాయి. ఈ అంశంపై మైదుకూరు డిఎస్పి జి. రాజేంద్ర ప్రసాద్ స్పందిస్తూ, పోలీసుల విచారణలో మహిళ దుస్తులు చింపడం గానీ, అవమానించడం గానీ జరగలేదని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రచారం పూర్తిగా నిరాధారం, వాస్తవాలకు విరుద్ధమైనదని అన్నారు. భూ వివాదాన్ని వక్రీకరించి మహిళ గౌరవానికి భంగం కలిగించినట్లు తప్పుడు ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అపోహలు, విద్వేషాలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అసత్య, కల్పిత, రెచ్చగొట్టే కథనాలను ప్రచారం చేయడం చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించారు. ప్రజలు, మీడియా ప్రతినిధులు ఎలాంటి సమాచారమైనా సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరించుకున్న తర్వాతే ప్రచారం చేయాలని, నిరాధార వార్తలను నమ్మి షేర్ చేయవద్దని డిఎస్పి విజ్ఞప్తి చేశారు.



## కుంటానహల్ పాఠశాలకు ప్లేట్లు బహుమతిగా ఇచ్చిన బి.లక్ష్మీ రెడ్డి



**కౌతాళం జూలై 20 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని కుంటనహాల్ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదేనెహాల్ గ్రామనికి చెందిన గ్రామ పెద్దలు అయినటువంటి బి.లక్ష్మి రెడ్డి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నా భోజన చేయడం కోసం స్టీల్ ప్లేట్లు బహుమతిగా అందించారు.ఈ మహత్తర సేవకు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం మరిసిద్దయ్య మరియు ఉపాధ్యాయులు చెన్న బసవ,బి. లక్ష్మీరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన బి.నకేష్ రెడ్డి



**కౌతాళం జూలై 20 ప్రజా జ్యోతి** సోమవారం రోజున బదినేహాల్ గ్రామంలో మున్సిపల్ వర్కర్ గా పనిచేస్తున్నటు వంటి మాల శాంతి వీరి అమ్మ అయినటువంటి మాల నరసమ్మకు అనారోగ్యంతో బాధపడుతుందని తెలుసుకున్న బదినేహాల్ గ్రామ ముద్దుబిడ్డ అయినటువంటి బి.నకేష్ రెడ్డి అక్షరాల 4000 రూపాయలు నగదు రూపంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సహాయం చేసినందుకు గాను శాంతి కుటుంబ సభ్యులు రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## పంట కాలువలో తిన్న ప్లేట్లు చేతులు కడుగుతున్న విద్యార్థులు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో సాపే వారి పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత చేతులు ప్లేట్లు పంట కాలువలో కడుగుతున్నారు. పాఠశాలలో మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి కుళాయి వద్ద ప్లేట్లు చేతులు కడుకునే ఏర్పాటు చేయాలి కానీ ఆలా జరగడం లేదు ప్రతి రోజు విద్యార్థులు పంట కలవలోనే కడుగుతున్నారని స్థానికులు చెబుతున్నారు

## తేనెటీగల దాడిలో గిరిజన యువకుడు మృతి.. వేటకు వెళ్లి విషాదం



**కూనవరం జులై 20 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా, కూనవరం మండలం, జూలై 20: కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామానికి చెందిన పోడియం భద్రయ్య (33), తండ్రి నాగయ్య, ఎస్టీ (కోయ) సామాజిక వర్గానికి చెందిన యువకుడు తేనెటీగల దాడిలో మృతి చెందాడు.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 19న ఉదయం సుమారు 11 గంటలకు భద్రయ్య తన గ్రామానికి చెందిన కొమరం లక్ష్మీనారాయణ, పోడియం సతీష్‌లతో కలిసి కొండపై వేటకు వెళ్లాడు. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో చెట్టుపై ఉన్న తేనెపట్టు తీసేందుకు భద్రయ్య చెట్టు ఎక్కగా, ఒక్కసారిగా తేనెటీగలు గుంపుగా దాడి చేశాయి. తీవ్రంగా కుట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.భయంతో కిందకు దిగిన సతీష్ గ్రామానికి చేరుకుని విషయం తెలియ జేయగా, గ్రామస్తులు కొండపైకి వెళ్లి భద్రయ్య మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు. దుర్భరమైన కొండ ప్రాంతం కావడంతో రాత్రి 11 గంటల సమయంలో మాత్రమే మృత దేహాన్ని గ్రామానికి తరలించగలిగారు. సోమవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కూనవరం ఎస్సై బి. రామకృష్ణ కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో గండి కొత్తగూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## మున్సిపల్ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందన్న కమిషనర్ తీరుపై ఆగ్రహం

**డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 20** నంద్యాల జిల్లాడోన్ పట్టణం లో స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా పి. సుంకయ్య మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో, ముఖ్యంగా శ్రీనివాస్ నగర్ పాత ఆర్డిఓ ఆఫీస్, చర్చి మధ్యలో రోడ్డు లేక డ్రైనేజీ కాలువ లేక పల్లెటూర్ల కంటే ఘోరంగా వీధులు ఉన్నాయని, ఆడవాళ్లు ప్రతిరోజు మురికి నీళ్ల కోసం గొడవలు పడుతున్నారు, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని కాలువలు మురుగుతో నిండిపోయి రోడ్లపై పారుతున్న మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదని ఆయన అన్నారు ప్రజల నుంచి వేలకు వేలు పన్నులు వసూలు చేయడంలో ఉన్న ఉత్సాహం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం లో ఎందుకు ఫెయిల్యూర్ అవుతున్నారు సిసి రోడ్లలో ప్రధాన వీధుల్లో మోకాళ్ళ లోతు గుంతలతో ఉన్నాయని ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్న పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేక పోవడం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు అనేక కాలనీలలో వీధిలైట్లు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు తిరుగలేని పరిస్థితి దొంగల భయం తో భయపడే పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా అధికారులు సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్ల సమస్యలను పరిష్కరించకపోతే పట్టణంలో ప్రజలనుకలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డోన్ మండల కార్యదర్శి బి నారాయణ, పట్టణ సహాయ కార్యదర్శులు ఎన్ కె రామ మోహన్, ఎస్ పులి శేఖర్, కోయిలకొండ నాగరాజు, జఎబా జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, ఏపీ మహిళా సమాఖ్య నాయకురాళ్లు ఎస్ జులేఖ, ఎస్ మున్ని, బి లక్ష్మీదేవి, ప్రమీల, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం పుల్లయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్, ఏఐవైఎఫ్ నాయకులు రజాక్ మౌళి, రాఘవేంద్ర, నాగరాజు, సిపిఐ శాఖ కార్యదర్శులు, వై వెంకటేష్, యు బాల మద్దయ్య, సహాయ కార్యదర్శులు వై శేఖర్, ఎం శేఖర్ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీ.ఓ. 396 రద్దు చేయాలంటూ ఉరవకొండ దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నేటి నుంచి 31 వరకు నిరవధిక ఆందోళన.. కక్షిదారులు సహకరించాలని సంఘం విజ్ఞప్తి.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి నిరవధిక పెన్‌డౌన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉరవకొండ సబ్-డివిజన్ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం కూడా జూలై 20 నుంచి 31వ తేదీ వరకు ఆందోళనలో పాల్గొంటున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు, కక్షిదారుల స్వంత వ్యవహారమైన దస్తావేజుల తయారీ విధానాన్ని కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీ చేసిన జి.ఓ. నెం.396 దస్తావేజు లేఖరుల జీవనోపాధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని సంఘం పేర్కొంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.జూలై 20 నుంచి 31వ తేదీ వరకు జరిగే నిరవధిక పెన్‌డౌన్ కార్యక్రమంలో రాష్ట్రంలోని దస్తావేజు లేఖరులందరూ పాల్గొంటున్నారని, ఈ కారణంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దస్తావేజుల తయారీ సేవలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపింది.ఈ నేపథ్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఆందోళనకు కక్షిదారులు సహకరించి తమకు కలిగే ఇబ్బందులను అర్థం చేసుకోవాలని ఉరవకొండ సబ్-డివిజన్ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జి.ఓ.396పై పునరాలోచన చేసి దానిని ఉపసంహరించుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దస్తావేజు లేఖర్లు, స్టాంపు వేండర్లు డిటిపి ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి జన్మదిన వేడుకలు ఘనంగా... రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన టీడీపీ శ్రేణులు



**కూనవరం, జూలై 20: ప్రజా జ్యోతి** రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి మిర్యాల శిరీష దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కూనవరం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూనవరం ప్రభుత్వ ఆసుపత్రి, కోతులగుట్టకు వెళ్లి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మానవతా సేవ చాటుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవలో విశేష కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, సొసైటీ చైర్మన్ తోటకూర వెంకన్న, చిన్ని చందు, బట్టి భాస్కరరావు, పోలవరం గ్రామ శాఖ అధ్యక్షుడు హెచ్. రవి, పోచవరం కాలనీ సర్పంచ్, ఎస్సీ సెల్, బీసీ సెల్ అధ్యక్షులు బర్ల నాగరాజు, వెల్లంకి ఎంకన్న, రాజారామ్ క్లస్టర్ యూనిట్, బూత్ కమిటీలు, గ్రామ శాఖల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ తరహాలో అన్నవరం ప్రసాదం తయారీకి చర్యలు

**నాణ్యత,రుచికి పెద్దపీట వేయాలని ఈవో చక్రధరరావు ఆదేశం**



**శంఖవరం జులై 21 (ప్రజా జ్యోతి న్యూస్)** తిరుమల లడ్డూ తరహాలోనే అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అత్యంత నాణ్యతతో, రుచికరంగా భక్తులకు అందించేలా చర్యలు చేపట్టాలని ఆలయ ఈవో చక్రధరరావు ఆదేశించారు.ఆదివారం ఆలయ ప్రసాదం తయారీ విభాగం వంటస్వాములు, ప్యాకింగ్ సిబ్బంది, ప్రసాద కౌంటర్ల సిబ్బందితో ఈవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద తయారీలో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అత్యంత పవిత్ర భావంతో తయారు చేయాలని సూచించారు.భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ప్రసాదం తయారీ, ప్యాకింగ్, పంపిణీ ప్రక్రియల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సూపరింటెండెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ సేవలపై ప్రజల అభిప్రాయాల సేకరణకు క్యూ ఆర్ కోడ్ వినియోగించండి.




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్ను ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి.కిరణ్ మోహ. రావు గారు ఒక ప్రకటనలో తెలిపారు.మండలం లో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమావేశాలకు హాజరయ్యే ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను తమ మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి, అందించిన సేవలపై తమ విలువైన అభిప్రాయాలను నమోదు చేయాలని కోరారు.ప్రజల నుండి అందే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా, మండల పీజీఆర్ఎస్ కేంద్రాలు, కలెక్టరేట్, మండల కార్యాలయాలు, గ్రామ/వార్డు సచివాలయాలు, నోటీస్ బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదు కౌంటర్లు మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పీజీఆర్ఎస్ సేవలపై తమ అభిప్రాయాలను నమోదు చేసి, ప్రజా సేవల మెరుగుదలకు సహకరించాలని మండల అభివృద్ధి అధికారి విజ్ఞప్తి చేశారు.

ఎంపిడిఓ, చెన్నూరు.

## ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన కురసాల, జోగాడ

**కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభంకు నివాళులు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 20.** మాజీ మంత్రి వైసీపీ నాయకులు కురసాల కన్నబాబు, వైస్సార్సీపీ జిల్లా ఉపాద్యక్షులు, పాలకొల్లు రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం అదినేత జోగాడ ఉమామహేశ్వరరావులు సోమవారం కిర్లంపూడి లో దివంగత నేత ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఫద్మనాభం కుమారుడు గిరిబాబుకు తమ సంతాపాన్ని తెలిపారు. ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ నాయకురాలు రజని రాష్ట్ర వైసీపీ బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టి బాబు, వైసీపీ చేనేత విభాగం జిల్లా అద్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసీపీ నాయకులు గంగిరెడ్ల ప్రసాద్, శ్రీ యిర్లింకి స్వామి కొండ తదితరులు ముద్రగడకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

**జిల్లా కార్యదర్శి టి.కృష్ణప్ప**



**రాయచోటి జూలై 20 ప్రజా జ్యోతి** జూలై 24వ తేదీ శుక్రవారం,మదనపల్లి నందు గల జిల్లా ఎస్టీయు కార్యాలయంలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిటి.కృష్ణప్ప పిలుపునిచ్చారు. సోమవారం రాయచోటి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కర్ర పత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టీ. కృష్ణప్ప, సిపిఐ రాయచోటి నియోజకవర్గపు కార్యదర్శి లు మాట్లాడుతూ; ఎన్నికలకు ముందు వ్యవసాయ కూలీలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం సదురు హామీలను తుంగలో తొక్కి కష్టజీవులను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూమిని కార్పొరేట్లకు,ధనవంతులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కారు చౌకగా కట్టపెట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని, భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు సాగు భూమిని పంపిణీ చేసేందుకు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. 2013 సంవత్సరం నుండి పేదలకు భూ పంపిణీ పూర్తిగా ఆగిపోయిందని, గతంలో కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు మేరకు భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి, ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వవచ్చని,అందుకు సరిపడా ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపినా కూడా ఆ సిఫార్సులను ప్రభుత్వాలు చెత్తబుట్టలో పడేసాయని విమర్శించారు.ఈ నేపథ్యంలో పేదలను సమాయత్తం చేసి మరో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టాలనే లక్ష్యంతో ఈ యొక్క సమావేశం జరుగుతున్నదని,ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించే సమావేశానికి అధిక సంఖ్యలో కష్టజీవులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పసల ఆంజనేయులు, వాసుదేవ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు

## పోచవరం కాలనీ సమస్యలపై ఎంపీడీవోకు గ్రామస్తుల వినతి

**వీధిలైట్లు, శానిటేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**



**కూనవరం జూలై 20 ప్రజా జ్యోతి** కూనవరం, జూలై 20: కూనవరం మండలంలోని పోచవరం కాలనీ గ్రామానికి చెందిన యువత, గ్రామ సర్పంచ్ శిలం నాగేశ్వరరావు అధ్వర్యంలో మండల ఎంపీడీవో ఆశీర్వాదంకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.వినతిపత్రంలో గ్రామంలోని వీధిలైట్లు ఏర్పాటు చేయడం, పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, మురుగునీటిని తొలగించి శానిటేషన్ చేపట్టడం, దోమల నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను గతంలో పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని గ్రామస్తులు ఆరోపించారు.అలాగే గోదావరి వరదల నేపథ్యంలో గ్రామం నుంచి ఏడుగురాళ్లపల్లి వెళ్లే రహదారిలో ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి రాకపోకలకు అనుకూలంగా మార్చాలని కోరారు. గ్రామ శివారులో నీరు నిల్వ ఉండటంతో వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, బర్ల నాగరాజు, శీలం వెంకటేష్, పద ముత్యం ప్రతాప్, వాసం శ్రీను, పల్లంటి నగేష్, బుడిపిటి నాగరాజు, పల్లంటి రవీంద్ర, మెడ బలిమి వీరబాబు, కాపుల పండు తదితర యువకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరి విద్యార్థినికి "షైనింగ్ స్టార్" ప్రతిభా పురస్కారం




**కౌతాళం జూలై 20 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరికి చెందిన కుమారి జి. స్వప్న గత మార్చి--2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 517 మార్కులు సాధించి,ఓసీ (ఓసీ) కేటగిరీలో ప్రతిష్టాత్మక "షైనింగ్ స్టార్" ప్రతిభా పురస్కారానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం రోజున కర్నూలులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థినికి రూ.20,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేశారు.ఈ బహుమతిని పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత, కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్, ఆదోని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ వారి చేతుల మీదుగా,విద్యార్థిని తల్లిదండ్రులు మరియు తెలుగు ఉపాధ్యాయురాలు అంజలి సమక్షంలో స్వీకరించడం జరిగింది.ఈ విశిష్ట విజయంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరి ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ( ఎస్ఎంసి) సభ్యులు కుమారి జి. స్వప్నకు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు మాట్లాడుతూ, "మా పాఠశాలకు 'షైనింగ్ స్టార్' అవార్డు రావడం ఎంతో గర్వకారణం. ఈ విజయానికి నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు మరియు కృషితో చదివిన స్వప్న అభినందనీయులు. భవిష్యత్తులో కూడా మా పాఠశాల విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము."అని పేర్కొంటూ, ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మా విద్యార్థిని విద్యార్థులకు వెన్నంటే ప్రోత్సహించిన కౌతాళం మండల విద్యాశాఖ అధికారులు బి. రామాంజనేయులు మరియు శ్రీమతి వి. శోభారాణి మేడంకి మా పాఠశాల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# భవననిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలి







**డోన్ ( ప్రజా జ్యోతి )జూలై 20** నంద్యాల జిల్లా డోన్ పట్టణంనందు ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుజూ,ారరహిమాన్ మాట్లాడుతూ,భవన నిర్మాణ కార్మికులు నిత్యం మృతువుతో పోరాడుతూ పనులు చేస్తున్నారన్నారనీ సోమవారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయంలో నరసింహయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలిపారు భవన నిర్మాణ కార్మికులు నిత్యం మృతువుతో పోరాడుతూ పనులు చేస్తున్నారు. అలాంటి వారికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమం బోర్డును పునర్ ప్రారంభించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది 2సంవత్సరాలు నుండి కార్మికుల కోసం,సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం దశలవారి పోరాటం చేయడం వలన ప్రభుత్వం దిగివచ్చి సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభిస్తామని చెప్పి సంక్షేమ బోర్డును ప్రారంభించింది కానీ గతంలో సంక్షేమ బోర్డులో ఉన్న సంక్షేమ పథకాలను అన్నిటిని అమలు చేయడం లేదు ఇది చాలా అన్యాయం అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మికుల ఒత్తిడిని తట్టుకోలేక తూతూ మంత్రంగా సంక్షేమ బోర్డును ప్రారంభించింది. మున్సిపాలిటీ పరిధిలో భవనం నిర్మించు వారి దగ్గర నుండి 1% పర్సంటేజ్ అంటే లక్షకు వేయి రూపాయలు చొప్పున వసూలు చేసి భ వన నిర్మాణ సంక్షేమ బోర్డులో జమ చేయాలి. కార్మికుడు నుండి సభ్యతాలు ద్వారా వసూలు చేసిన డబ్బులు సంక్షేమ బోర్డులో జమ అవుతున్నాయి అన్నారు. రాజకీయ నాయకులు గానీ ప్రభుత్వాధికారులు గాని అందరూ నివసించేది కార్మికుడు నిర్మించిన భవనంలోనే ఉంటున్నారు. అలాంటి కార్మికునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తే నష్టం ఏమిటి అని ప్రశ్నించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కార్మికుల కొరకు ఖర్చు చేయకుండా ఇతర ప్రభుత్వ పథకాలకు నిధులను దారి మళ్ళించడం అంటే కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జ×ుఖ గా చేస్తున్న డిమాండ్లు భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు పైనుండి కింద పడి మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు, వికలాంగుడు అయితే ఐదు లక్షల రూపాయలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు మరియు మట్టి ఖర్చులు దినం ఖర్చులు కలిపి లక్ష రూపాయలు ఇవ్వాలనీ, ప్రసూతి కానుక కింద 50వేల రూపాయలు, పెళ్లి కనుక ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు ఇవ్వాలని 50 సంవత్సరాలు వయసు నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతినెల పదివేల పెన్షన్ ఇవ్వాలని అద్దె ఇళ్లల్లో నివాసముంటున్న భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వము రెండున్నర సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి కార్మికులకు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు ఉన్నత చదువులకు స్కాలర్షిప్ ఇచ్చి కార్మికులకు ఉపాధి అవకాశం కల్పించి వారి కుటుంబాలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం వివిధ సందర్భాల్లో వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి ప్రభుత్వ ఇతర పథకాలకు వాడుకున్న నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డు కు జమ చేసి సంక్షేమ పథకాలు అన్నిటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 2021 వ సంవత్సరం నుండి ప్రమాదవశాత్తు మరణించిన వారు ప్రసవ, పెళ్ళికానుక, వికలాంగుల ఆర్థిక సాయం కొరకు అప్లై చేసుకున్న క్లైమ్లు వేలాదిగా పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వం వాటికి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేబర్ కార్డు కార్మిక శాఖ కార్యాలయంలోని ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ చిత్తశుద్ధి ఉన్న సంక్షేమ బోర్డులో అన్ని పథకాలను అమలు చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చాంద్ బాషా, రాజకుమార్, ఖాజా హుస్సేన్, చంటి, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# వయసు కాదు.. సంకల్పమే శక్తి జాతీయ పవర్‌లిఫ్టింగ్‌లో డి.వి. శంకరరావు ఘనత

### సిటీస్టైల్ జిమ్ కోచ్ జి.వి. రామిరెడ్డి శిక్షణకు జాతీయ స్థాయిలో గుర్తింపు

### శంకరరావు ఘనతపై వెల్లువెత్తుతున్న అభినందనలు

**ఎటపాక, జూలై 20 (ప్రజాజ్యోతి):**వయసు అనేది కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ భద్రాచలానికి చెందిన 73 ఏళ్ల రిటైర్డ్ ఎస్‌బీఐ అధికారి, పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు డి.వి. శంకరరావు జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీనగర్ (ఔరంగాబాద్) గార్ఖేడా స్టేడియంలో నిర్వహిస్తున్న నేషనల్ మాస్టర్స్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్--2026లో పాల్గొన్న ఆయన మొత్తం నాలుగు రజత పతకాలు సాధించి భద్రాచలం ఖ్యాతిని జాతీయ వేదికపై చాటారు. జూలై 20న జరిగిన పోటీల్లో వివిధ విభాగాల్లో మూడు వ్యక్తిగత రజత పతకాలు, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లో మరో రజత పతకాన్ని కైవసం చేసుకుని దేశంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. వరుసగా మూడోసారి జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటున్న శంకరరావు, గతంలో కేరళలోని కోజికోడ్, హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగిన జాతీయ పోటీల్లో కూడా పతకాలు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. భద్రాచలంలోని సిటీస్టైల్ జిమ్లో ప్రముఖ కోచ్ జి.వి. రామిరెడ్డి పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందుతున్న శంకరరావు విజయం పట్ల కోచ్ రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతో శంకరరావు ఈ ఘనత సాధించారని, యువతతో పాటు అన్ని వయసుల వారికి ఆయన ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ తన విజయానికి కారణమైన కోచ్ జి.వి. రామిరెడ్డి, కుటుంబ సభ్యులు, మద్దతుదారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




విజేత శంకరరావు మరియు ఇంటర్నేషనల్ రిఫరీ అనంత్ చాల్కేలతో పవర్లిఫ్టింగ్ అధికారులు

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించడమే తన తదుపరి లక్ష్యమని వెల్లడించారు. శంకరరావు విజయంపై పట్టణ ప్రముఖులు, పలువురు రాజకీయ నాయకులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, సిటీస్టైల్ జిమ్ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో తీవ్ర వర్షాభావం రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం**



**రాయచోటి జూలై 20 ప్రజా జ్యోతి** "రైతుగా పుట్టడం ఒక నేరమా?" అనే అంశంతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం రాయచోటి ఏరియా ఎమ్మార్వో కార్యాలయం పక్కనగల అంబేద్కర్ విగ్రహంవద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. రైతు ఎంత కష్టపడి వ్యవసాయం చేసినా చేతికి గిట్టుబాటు ధర రావడంలేదని, రైతుగా పుట్టడమే శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రబీ సీజన్ పూర్తై ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికి, అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో తగినంత వర్షపాతంలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఖరీఫ్ సాగు కోసం రైతులు అప్పులుచేసి వేరుశెనగ విత్తనాలు, వరి విత్తనాలు కొనుగోలుచేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు.రాయచోటి ప్రాంతంలో ప్రధానంగా మామిడి, వేరుశెనగ, సన్‌ఫ్లవర్, వరి పంటలు సాగు చేస్తుండగా, మదనపల్లె, పీలేరు, పుంగనూరు ప్రాంతాల్లో ఉద్యాన పంటలు, ముఖ్యంగా టమోటా సాగు అధికంగా జరుగుతుందని తెలిపారు. అయితే వర్షాభావం కారణంగా బోర్లు ఎండిపోవడం, చెరువుల్లో నీరు లేకపోవడంవల్ల రైతులు తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్ దెబ్బతింటే రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని రంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అన్నమయ్య జిల్లాను వర్షాభావ జిల్లాగా ప్రకటించి, రైతులకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, సాగునీటి సదుపాయాలు, పంటల పెట్టుబడి సాయం, వడ్డీలేని రుణాలు, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి ఖరీఫ్ సీజన్‌ను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. ఈ ప్రాంతంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, రైతులు తీసుకున్న క్రాప్ లోన్లు రెండు లక్షలవరకు మాఫీచేసి రైతుకు తర్వాతి సీజన్లో ఏవేవి ఉపయోగపడతాయో అవన్నికూడా పెట్టుబడి సహాయం కింద 90 శాతంతో మంజూరుచేసి వారిని కాపాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం సలహాదారులు రామాంజనేయులు, రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ్ నాయుడు, భాస్కర్ నాయుడు, నాగయ్య, రవి రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**మారేడుమిల్లి జులై 20 (ప్రజాజ్యోతి) :** ప్రజల్లో ప్రకృతి వ్యవసాయం, ఇంటి పంటల పై అవగాహన పెంచేందుకు పోలవరం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మారేడుమిల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కుండ్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గుర్రమామిడి గ్రామంలో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఈక బుల్లి కొండలు దొర ముఖ్య అతిథిగా హాజరై ఉచిత విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ అనే నినాదంతో పాటు, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తుందన్నారు, అందులో భాగంగానే వ్యవసాయాన్ని, ఉద్యానవనాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన బీజేపీ పి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర ( ఢిల్లీ బాబు ) మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యకరమైన జీవన విధానంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఉచిత విత్తనాల పంపిణీ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన ఆహారం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ రైతులు, సామాన్య ప్రజలకు అండగా ఉంటుందని, ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం కేవలం విత్తనాలు అందించడంతో ఆగిపోదని, రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంకాయ, బీర, బెండ, టమోటా, మిరప, ఆనప, వంటి పలు రకాల నాణ్యమైన కూరగాయల విత్తనాల ప్యాకెట్లను స్థానిక ప్రజలకు, రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా జనతా వారధి కన్వీనర్ కుండ్ల కృష్ణారెడ్డి, రంపచోడవరం బీజేపీ మండల అధ్యక్షులు సోడి జంగం దొర, ప్రధాన కార్యదర్శి తుర్రం బాబురావు దొర, కిసాన్ మోర్చా రంపచోడవరం మండల అధ్యక్షులు కారం చిన్నబ్బాయి దొర, రంపచోడవరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు దాడి వీర గనిరాజు, ఒంటికుళ్ల సన్యాసిరెడ్డి, సత్తిరెడ్డి, కొనుతూరి గంగరాజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి భూములపై అక్రమాల ప్రయత్నాలు సహించం

**ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక**

**ప్రభుత్వ భూములను పట్టాలుగా మార్చే కుట్రలపై తీవ్ర ఆందోళన**

**1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్**



**ఎటపాక, జూలై 20 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఆదివాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, లక్ష్మీదేవిపేట, మేడువాయి, రాజుపేట పరిధిలో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది గిరిజనేతరులు అధికార పార్టీ నాయకుల సహకారంతో రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి పట్టా భూములుగా మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములైనా, పట్టా భూములైనా వాటిపై హక్కులు ఆదివాసులకేనని, 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టం అమలులో ఉన్నప్పటికీ గిరిజనేతరుల మధ్య భూముల క్రయవిక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణ గతంలో ఇదే భూమిని ప్రైవేట్ భూమిగా చూపిస్తూ ఆదివాసుల గుడిసెలను తొలగించే ప్రయత్నం జరగగా, ఆదివాసి సంక్షేమ పరిషత్ హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు తెచ్చిందని గుర్తుచేశారు. హైకోర్టు స్టే అమల్లో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లక్ష్మీదేవిపేట సర్వే నంబర్ 86/1లోని భూమి అడంగల్ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని, దానిని అక్రమంగా పట్టా భూమిగా మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. గత ఆరు నుంచి ఏడు సంవత్సరాలుగా లక్ష్మీదేవిపేటలో నివసిస్తున్న 20 నుంచి 30 ఆదివాసి కుటుంబాలకు ఇప్పటికీ విద్యుత్ మీటర్లు, తాగునీరు, రోడ్డు, ఇంటి పన్ను రసీదులు వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే ప్రాంతంలోని గిరిజనేతరులకు మాత్రం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ భవనాల నిర్మాణానికి అధికారులు సహకరిస్తున్నారని విమర్శించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచింది. లక్ష్మీదేవిపేటలోని ఆదివాసి కుటుంబాలకు తక్షణమే విద్యుత్, తాగునీరు, రహదారి వంటి మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్న గిరిజనేతరులు, వారికి సహకరిస్తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరింది. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో చట్టవిరుద్ధంగా నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఆదివాసుల గుడిసెలను తొలగించే ప్రయత్నాలు జరిగితే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆప్క ఈశ్వరమ్మ, పోడియం సావిత్రి, సోడి బోర్రయ్య, సాయం సీతమ్మ, మీడియం భద్రయ్య, నూప పార్వతి, బైరి లక్ష్మి, పాయం వెంకటేష్‌తో పాటు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, ఆదివాసి కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ 2026” అవార్డులను కైవసం చేసుకున్న హోళగుంద విద్యార్థులు







**హోళగుంద జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు షాలి మహమ్మద్ సక్లైన్, సింగం ప్రియాంకలకు పురస్కారాలు**

**పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభకు గాను రూ. 20,000 నగదు, పతకం బహుకరణ**

**హోళగుంద, జూలై 20, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కనబరిచిన విద్యార్థులకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక “షైనింగ్ స్టార్స్ -- 2026” అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు షాలి మహమ్మద్ సక్లైన్, సింగం ప్రియాంక లు పదో తరగతి పరీక్షల్లో సాధించిన అత్యుత్తమ మార్కులకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. ఘనంగా పురస్కారాల అందజేత సోమవారం కర్నూలు నందు ఓ ప్రముఖ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలైన విద్యార్థులు షాలి మహమ్మద్ సక్లైన్, సింగం ప్రియాంకలకు డి ఈ ఓ ఎల్. సుధాకర్ చేతుల మీదుగా రూ. 20,000 నగదు బహుమతి, ప్రత్యేక పతకం (మెడల్) మరియు ప్రశంసా పత్రాన్ని అధికారులు ఘనంగా అందజేశారు. గ్రామ స్థాయి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ, రాష్ట్రస్థాయి అవార్డు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి, స్థానిక విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని అవార్డులు సాధించిన ప్రతిభావంతులకు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇటువంటి రాష్ట్రస్థాయి పురస్కారాలు సాధించడం ఎంతో గర్వకారణమని, విద్యార్థులకు వీరి విజయం ఎంతో స్ఫూర్తిదాయకమని విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు.

## బ్రహ్మసమేద్యం సర్పంచ్ అధ్యార్థులు ప్రసారాలు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం బ్రహ్మసమేద్యం పంచాయితీ సర్పంచ్ ఎన్నికకు సంబంధించి ముందస్తు ప్రచారాలను మొదలు పెట్టేశారు. ఈ గ్రామానికి చెందిన కాకినాడ నుండి వలస అభ్యర్థిగా తిరుమా ని వీరబాబు అలియాస్ బొంబాయి గడచిన నెల రోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. గత టిడిపి హయాంలో ఆయన భార్య ఎంపీటీసీగా గెలుపొందారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీరబాబు వైసీపీకి జంప్ అయ్యారు. మరలా టిడిపిలోకి షిఫ్ట్ అయ్యారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే పార్టీలోకి ఈయన జంపింగ్ చేస్తాడు అన్నది ఆ గ్రామాల్లో టాక్. ఇకపోతే జనసేన పార్టీనుండి సర్పంచ్ అభ్యర్థిగా జనసేన నాయకుడు ఒకరు బ్రహ్మసమేద్యం సర్పంచ్ అభ్యర్థిని నేనే అంటున్నాడు తను జనసేన పార్టీ ఆవిర్భవం నుండి పార్టీకి ఎంతో సేవ చేశానని జనసేన పార్టీ పెద్దలు కూడా సర్పంచ్ సిటు తనకు కేటాయిస్తున్నారని త్వరలో తనుకూడా ప్రసారం మొదలు పెడతానని తెలిపారు

## కాకినాడ జిల్లా వైద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున జిల్లా వైద్య శాఖ అధికారి అనిత గారిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తుల రవికుమార్ చల్లా రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వైద్య విధానంలో సరికొత్త మార్పులు తీసుకురావాలని మీ హయాంలో ఇలాంటివన్నీ జరగాలని హ్యూమన్ రైస్ తరపున వారికి మా వంతు సహాయం కూడా ఉంటుందని మీతో కలిసి పనిచేయడానికి హ్యూమన్ రైట్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆవిడకి విన్నవించడం జరిగింది

## మీ ప్రాణ భద్రతే మా మొదటి ప్రాధాన్యం

**నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి**

**ఏ ఎస్ పి బొడ్డు హేమంత్**



**చింతూరు జూలై 20 ప్రజాజ్యోతి** ప్రజల ప్రాణ భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని, నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ పేర్కొన్నారు. గిరిజనసభను తాము అడ్డుకోవడం అడ్డుకోవడం కాదని ప్రమాదాలు నివారించడానికే సోమవారం తనిఖీలు చేపట్టామన్నారు. చింతూరు ఐటిడిఎ ముందు ఆదివాసీలు ధర్నా ఘటన పై చింతూరు ఎ ఎస్పీ బొడ్డు హేమంత్ మాట్లాడుతూ, రంపచోడవరం మహాసభకు వెళ్తున్న వారిని ఉద్దేశించి తనిఖీలు చేయలేదని స్పష్టం చేశారు. ఇది సాధారణంగా నిర్వహించే రోడ్ సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమంలో భాగమేనని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 10 కమర్షియల్ గూడ్స్ వాహనాలను తనిఖీ చేశామని, వాటిలో కొన్ని వాహనాల్లో 20 నుంచి 50 మంది వరకు ప్రయాణిస్తున్నట్లు గుర్తించి నిలిపివేసినట్లు చెప్పారు. ఘాట్ రోడ్లలో ఇలాంటి ప్రయాణాలు చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. మూడు వారాల క్రితం కాకినాడ నుంచి భద్రాచలం వెళ్తున్న బొలెరో పికప్‌లో 26 మంది ప్రయాణిస్తుండగా ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేస్తూ, అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టామని వివరించారు. ప్రజలు సభలకు, సమావేశాలకు వెళ్లడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే గూడ్స్ వాహనాల్లో ప్రయాణించవద్దని, ప్రయాణికుల వాహనాల్లో కూడా సామర్థ్యానికి మించి ఎక్కవద్దని సూచించారు.

## సాగు చేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలి



**మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాషా**

**హాలహర్వి జూలై 20, ప్రజాజ్యోతి:-** సాగు చేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాషా అన్నారు. హలహర్వి మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తో ఏఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు ప్రీమియం చెల్లించేటప్పుడు బ్యాంకు వారిని సంప్రదించి ఏ పంటకు పంట రుణం మంజూరు చేశారో ముందుగా తెలుసుకోవాలిన్నారు. బ్యాంకు ద్వారా గాని మీసేవ కేంద్రాల ద్వారా గాని ప్రీమియం చెల్లించాలన్నారు. సాగు చేసిన పంట కాకుండా ప్రీమియం వేరే పంటకు బీమా చెల్లించిన భీమా వర్తించదు తెలిపారు. బ్యాంకులో రైతులు పంట రుణం తీసుకున్నట్లయితే బ్యాంకు వారిని సంప్రదించి బ్యాంకులో ప్రీమియం చేసుకోవాలిన్నారు. ఈ నెల 31 తేదీలోగా బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు.

## హొళగుందను దాటిన ఎల్ఎల్సీ నీరు



**హొళగుంద, జూలై 20, ప్రజా జ్యోతి న్యూస్: -** తుంగభద్ర జలాశయం నుండి దిగువ కాలువ ఎల్ ఎల్ సి కు కర్నూలు జిల్లా వాసులకు త్రాగునీటికి కోసం గురువారం నీటిని విడుదల చేయడంతో సోమవారం 11 గంటల సమయానికి 180 కిలోమీటర్ వద్ద చేరాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిగువ కాలువకు 1.5 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో రోజుకు 900 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, పది రోజులపాటు నీటి సరఫరా జరగనుందని బోర్డు అధికారులు తెలియజేశారు. తాగునీటి అవసరాలకు కేటాయించిన ఈ నీటిని ఇతర అవసరాలకు మళ్లించడం, అక్రమంగా వినియోగించడం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నీటి సరఫరా మార్గాల వెంట నిరంతర పర్యవేక్షణ చేపట్టి, తాగునీటి అవసరాలకు మాత్రమే వాడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులను ఆదేశించారు.

# పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టిన దస్తావేజు లేఖర్లు


- జీవో 396 ను తక్షణమే రద్దు చేయాలి
- రిజిస్ట్రేషన్ల సేవా కేంద్రాలు వద్దు.. దస్తావేజు లేఖర్ల వృత్తే మేలు
- రిజిస్ట్రేషన్ల సేవా కేంద్రాలతో సంక్షోభంలో దస్తావేజు లేఖర్లు
- జిల్లా దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు పైడి రామ్ ప్రసాద్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసే జీవో 396 ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పైడి రామ్ ప్రసాద్ , జిల్లా కార్యదర్శి బలివాడ సత్యన్నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర దస్తావేజు సంఘం పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఎన్నో ఏళ్లుగా దస్తావేజు రచనే వృత్తిగా చేసుకుని ఉన్న లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. గత 40 ఏళ్లుగా డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ కార్యాలయాని కి వచ్చే ప్రజలకు సహకరిస్తూ దస్తావేజుల తయారీ ,ఉత్తర డాక్యుమెంటేషన్ పనులను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జీవో 396 ద్వారా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తే దస్తావేజు లేఖర్ల పరిస్థితి తీవ్ర సంక్షోభం లో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని దస్తావేజు లేఖర్ల లైసెన్సులను పునరుద్ధరించాలని కోరారు. ఈ నెల 31 వ తేదీ వరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యల పట్ల ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా దస్తావేజు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ద్వారా పోలవరం జిల్లా అభివృద్ధికి భాగస్వాములు కావాలి





**కాఫీ విత్ కలెక్టర్ వేదికగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**మారేడుమిల్లి జులై 20 (ప్రజాజ్యోతి):** సోషల్ మీడియా నేటి సమాజంలో అత్యంత ప్రభావవంతమైన వేదికగా మారిందని, దానిని ప్రజా ప్రయోజనాలకు, జిల్లా అభివృద్ధికి, పర్యాటక ప్రోత్సాహానికి సద్వినియోగం చేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ శ్రీ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమంలో పోలవరం జిల్లాకు చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో ఆయన ఆత్మీయంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్ఫ్లుయెన్సర్లు చేసే ప్రతి పోస్ట్ వేలాది మంది ప్రజలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల సమాజానికి ఉపయోగపడే అంశాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పర్యాటక విశేషాలు, స్థానిక సంస్కృతి, ప్రకృతి సంపద, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విషయాలను బాధ్యతాయుతంగా ప్రచారం చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పోలవరం జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని, ఇందులో సోషల్ మీడియా వేదిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి నెల ఒకసారి ఇన్ఫ్లుయెన్సర్లతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, కొత్త ఆలోచనలపై చర్చించే వేదికను కొనసాగిస్తామని అన్నారు. జిల్లాలోని ప్రకృతి సిద్ధమైన పర్యాటక ప్రాంతాలు, అటవీ సంపద, గిరిజన సంస్కృతి, జలపాతాలు, ట్రెక్కింగ్ ప్రాంతాలు, క్యాంపింగ్ సైట్లు, బయోడైవర్సిటీ టూరిజం వంటి అంశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. నేచర్ బ్రెత్ ఏరియా భావనతో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కొత్తగా నాలుగు ట్రెక్కింగ్ మార్గాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు, వసతి, క్యాంపింగ్, సఫారీ, గైడ్ సేవలు, రుసుములు తదితర సమాచారాన్ని ఒకే వేదికలో అందించే ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు పారదర్శకమైన ధరల విధానం అమలు చేసి కనీసం నాలుగు నుంచి ఐదు రోజుల పాటు జిల్లాలో పర్యటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పోలవరం జిల్లా అందాలను ప్రపంచానికి పరిచయం చేసే ఉత్తమ వీడియోలు, ఫొటోలు, కథనాల కోసం ప్రత్యేక పోటీ నిర్వహించి మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.30 వేలు, మూడో బహుమతిగా రూ.20 వేలు ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని ప్రతి అందమైన ప్రాంతాన్ని గుర్తించి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపడతామని, స్థానిక యువతకు టూర్ గైడ్‌లు, క్యాంప్ నిర్వహణ, అడ్వెంచర్ టూరిజం వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో 50 క్రీడా మైదానాలను గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు చేపట్టిన రైట్ లెటర్ టు కలెక్టర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఇప్పటికే 250 మంది విద్యార్థులు లేఖలు రాశారని తెలిపారు. వారి ఆలోచనలు, సూచనలు, పాఠశాలల్లోని సమస్యలను పరిశీలించి స్వయంగా వారికి సమాధానాలు పంపనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో పోషకాహారం అందిస్తున్నప్పటికీ పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య అలవాట్లపై మరింత అవగాహన అవసరమని పేర్కొన్నారు. మంచి సూచనలను స్వీకరించి జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణాచార్యులు, వివిధ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, అధికారులు పాల్గొన్నారు..

# ఆదివాసి మహా గర్జనలో కదం తొక్కిన గిరిజనులు





**ఆదివాసీల హక్కులు చట్టాలు పరిరక్షించాలంటూ నినాదాలతో దద్దరిల్లిన రంపచోడవరం..**

**మారేడుమిల్లి జులై 20 (ప్రజాజ్యోతి):** గిరిజనుల హక్కులు చట్టాలు పరిరక్షించాలంటూ, జీవో నెంబర్ 3 పునరుద్దించాలంటూ, 1/70 యాక్ట్ పరిరక్షణ, ప్రత్యేక డీఎస్సీ తదితర డిమాండ్లతో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం రంపచోడవరంలో చేపట్టిన ఆదివాసి మహా గర్జన కార్యక్రమం విజయవంతం అయింది. ఆదివాసీ మహా గర్జన కార్యక్రమాన్ని ఆపడానికి ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఎక్కడకక్కడ వాహనాలు ఆపటం గిరిజనుల రాకపోకల ఆటంకం కలిగించిన రంపచోడవరం ప్రధాన కేంద్రానికి గిరిజనం వేలాదిగా తరలివచ్చారు. ఆదివాసీ నినాదాలతో రంపచోడవరం దద్దరిల్లింది. వేలాది మహిళలు, యువత, ఆదివాసీ సంఘాలుతో రంపచోడవరం పీఎంఆర్సి వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ కూడలి మీదుగా స్టేట్ బ్యాంక్ వద్ద నిర్వహించిన బహిరంగ సభ వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు. ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకులు కంగల శ్రీనివాస్ వ్యవహరించారు. తొలిత వేదికపై ఆదివాసీల ఐక్యవేదిక నాయకులు అభివాదం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకనాథం హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవో నంబర్3,1/70 యాక్ట్ చట్టాన్ని అత్యంత పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరకు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి,ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలను గిరిజనులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో నాన్-ట్రైబల్స్ అప్పీళ్లపై ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కులకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. భూ హక్కులు, పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, అటవీ హక్కుల చట్టం కింద అర్హులైన గిరిజనులందరికీ వెంటనే భూమి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఈ నెల 24న ముఖ్యమంత్రి రంపచోడవరం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఈ డిమాండ్లపై ఆయన స్పష్టమైన ప్రకటన చేయాలని గిరిజన సంఘాల నేతలు లోకనాథం, లోత రామారావు స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అనేక సమస్యలున్న ప్రభుత్వం వాటిపై దృష్టి సారించడం లేదన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడుతుంటే వారిని నిర్బంధించటం అక్రమ కేసులు వలన ప్రయోజనం లేదని, 5వ షెడ్యూల్ ఏరియాలో ఏది కావాలన్నా గవర్నర్ పర్మిషన్ ఉండాలని గ్రామసభలు పీసా గ్రామ కమిటీ తీర్మానాలు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రభుత్వ వైఖరి లేదని ప్రభుత్వం సరిచేసుకుని ఏజెన్సీ అభివృద్ధికి ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ గిరిజనుల హక్కులు చట్టాలు గిరిజనుల సమస్యలు పై ప్రభుత్వం స్పందించకపోతే ఏజన్సీ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక భవిష్యత్తు కార్యాచరణ చర్చించి, తదుపరి ఉద్యమం ప్రకటస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కంగల శ్రీనివాస్, కత్తుల ఆదిరెడ్డి, కుంజా అనిల్, వెదుళ్ళ లచ్చిరెడ్డి, ఈతపల్లి సిరిమల్లి రెడ్డీ, పల్లాల లింగారెడ్డి, పులి సంతోష్, మడివి రవితేజ, పండ సిధార్థ, తెల్లం శేఖర్, బొప్పెన కిరణ్, బోండ్ల వరప్రసాద్, బుసరి బాలరాజు, తీగల బాబురావు, మట్ల వాణి శ్రీ, టి శ్రీను, వంతు బాలకృష్ణ, వేలాదిమంది ఆదివాసి గిరిజన సంఘాలు నాయకులు మహిళలు ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





**అభినందించిన ఎటపాక టీడీపీ నాయకులు**

**హాజరైన దొంతు మంగేశ్వరరావు, ముప్పా శ్రీనివాస్, నల్లజాల మధు, మాచినేని రాజేష్ తదితరులు**

**ఎటపాక, జూలై 20 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం శాసనసభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముప్పా శ్రీనివాస్, తెలుగు యువత మండల అధ్యక్షుడు నల్లజాల మధు, ఎటపాక సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ తదితరులు ఎమ్మెల్యేను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య ప్రసాదం, మంత్రాక్షతలను అందజేసి ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రంపచోడవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వర్షం కోసం ప్రత్యేక పూజలు



**హొళగుంద, జూలై 20, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండల కేంద్రం నందు కొండ గుహలలో స్వయంభుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం నందు వర్షం కోసం శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి 108 బిందెలతో జలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను సాగు చేసుకోవడం జరిగిందని సరైన సమయంలో వర్షాలు కురువకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేస్తూ 1948 పరాభవనామ సంవత్సర దక్షిణాయన ఆషాడ మాస శుక్ల పక్ష సప్తమి నాడు స్వామి వారికి పుట్టమట్టిని కప్పి 108 బింది లతో భజన కార్యక్రమంతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## బరంపురం-విశాఖ రైలు వేళలు మారడంపై హర్షం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** బరంపురం-విశాఖపట్నం(18525) ఎక్స్ ప్రెస్ రైలు వేళల్లో మార్పు చేయడం పట్ల స్థానిక సీనియర్ సిటిజన్స్ సంఘం హర్షం ప్రకటించింది. మారిన వేళల మేరకు ఈ రైలు సోమవారం నుంచి స్థానిక రైల్వే స్టేషన్ కు ఉదయం 9.43 గంటలకు వచ్చింది. గతంలో ఈ రైలు మధ్యాహ్నం 12.30 గంటలకు వచ్చేది. లోగడ విశాఖపట్నం డివిజినల్ మేనేజర్ కు తాము సమర్పించిన విజ్ఞాపన మేరకు ఈ చర్యలు తీసుకోవడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే విశాఖపట్నం నుంచి బరంపురం ఎక్స్ ప్రెస్ రైలు(18526) బయలుదేరే ఈ రైలు వేళల్లో ఎలాంటి మార్పు చేయలేదు.ఈ నేపథ్యంలో రైలును మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రయాణికులకు బాగా అనుకూలంగా ఉంటుంది. ఇక పొందూరులో ఆగే అన్ని రైళ్లు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ మీదుగా వెళ్లేటట్టు చూడాలని కోరిన మేరకు ఇటీవల వరకు అలానే నడిచేటట్టు చేశారు. ప్రస్తుతం దాదాపు అన్ని రైళ్లను రెండో ప్లాట్ ఫామ్ మీదుగా మళ్లిస్తున్నారు. ఇలా జరగడం వల్ల వృద్ధులు,దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లులు ఇబ్బందులకు లోనవుతున్నారు.అందుచేత గతంలో వలె ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ మీదుగా రైళ్లను మళ్లించాలని ఈ సంఘం కోరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతి, శ్రీకాకుళం నుంచి సికింద్రాబాద్ కు రైళ్లను నడపాలని కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కె.రామ్మోహన నాయుడు, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, రైల్వే అధికారులు స్పందించి వారానికి ఒకసారి ఈ రైళ్లను తిరిగేటట్టు చేశారని ఇందుకు గాను సీనియర్ సిటిజన్ సంఘం ప్రతినిధులు ఎ.ధర్మారావు,ఎ.విజయకుమార్,పి.దివాకర్ పాత్రో తదితరులు అభినందించారు. అయితే ఈ రైళ్లను పొందూరులో ఆపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## శ్రీయాగంటి ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానంలోమాతృశక్తి అభ్యాసకార్యక్రమానికి హాజరైన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :జులై=20 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ యాగంటి ఉమా మహేశ్వర స్వామి వారి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృశక్తి ప్రాంత అభ్యాస వర్గ కార్యక్రమానికి బీసీ ఇందిరా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రకృతిని కాపాడేందుకు ప్రతి వ్యక్తి చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రకృతిని సంరక్షించడం ద్వారా భావి తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొంటూ, పర్యావరణ హిత జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మెగా జాబ్ మేళా



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 20 (ప్రజా జ్యోతి)** రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాల లో నిర్వహించన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసిందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని, అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ఉద్యోగ మేళాలను నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ లో రిలేషన్‌షిప్ మేనేజర్, మోర్ సూపర్‌మార్కెట్ లో ట్రైనీ మేనేజర్ తదితర ఉద్యోగాల కోసం 150 కి పైగా అభ్యర్థులు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించగా, అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంబంధిత సంస్థల ప్రతినిధులు ఎంపిక ప్రక్రియను చేపట్టారని సుమారు 70 మంది అభ్యర్థులు పరీక్షను రాయగా 50 మంది. అభ్యర్థులు ఉద్యోగాలను సాధించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఐసీఐసీఐ , టి.వి.యస్ - టి అండ్ యస్ అండ్ మోర్ కంపెనీ హెచ్.ఆర్ లు శర్మ, రూపేష్, శివ,ఉదయ్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాల ఓబులేసు, కళాశాల డీన్ డా.అశోక్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు,సి. ఈ.రామసుధ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**దుశ్శాలువాతో ఘన సత్కారం**

**చిరుకానుక అందజేసిన ఎటపాక టీడీపీ నాయకులు**




**ఎటపాక, జూలై 20 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి వల్లభనేని చందు, ఐటీడీపీ మండల అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ తదితరులు రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జన్మదిన కానుకను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు మరింత అభివృద్ధి, సంక్షేమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలు, మహిళా చట్టాలు,రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

: కాట్రేనికోన ఎస్సై అవినాష్



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపిఎస్ ఆదేశాల మేరకు, అమలాపురం డిఎస్పి శ్రీ టీఎస్ ఆర్కే ప్రసాద్ మరియు ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మోహన్ కుమార్ పర్యవేక్షణలో, ఈరోజు కాట్రేనికోన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన ఎస్సై శ్రీ అవినాష్ పాల్గొని సైబర్ క్రైమ్స్, మహిళా చట్టాలు,పోక్స్ చట్టం,రోడ్డు భద్రత, మరియు మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

**కార్యక్రమంలోని ముఖ్యాంశాలు:**

**సైబర్ నేరాలు:** సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని ఎస్సై హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

**రోడ్డు భద్రత:** మైనర్లు వాహనాలు నడపకూడదని, రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించడం మరియు అతివేగాన్ని నియంత్రించుకోవడంపై అవగాహన కల్పించారు.

**ముఖ్యంగా మహిళలు చిన్నారుల రక్షణ:** మహిళలు మరియు చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాల గురించి మరియు జూశీఎంశీ చట్టం గురించి విపులంగా వివరించారు. ఏదైనా ఆపద కలిగితే '100' లేదా '112' నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' పట్ల చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల పోలీసులు అప్రమత్తత తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించి తల్లికి అప్పగించిన యస్ పి




**నంద్యాల, జూలై,20,( ప్రజాజోతి)**నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవి కనిపించడం లేదని, ఆమె తల్లి బి. కళ్యాణి రాత్రి 9 గంటలకు 112 కాల్ ద్వారా నంద్యాల తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నంద్యాల పోలీసులు అప్రమత్తమై వైఎస్సార్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి శ్రీ సునీల్ షోరాణ్, గారు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నంద్యాల సబ్ డివిజన్ ఙూూ శ్రీమతి సుస్మిత, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక గాలింపు నిర్వహించారు. ఈ క్రమంలో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో పాటు డ్రోన్ కెమెరాలు, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్‌ను వినియోగించి వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న కాలువలు, పొలాలు తదితర ప్రాంతాలను జల్లెడ పట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ గారి ప్రత్యేక ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసుల నిరంతర శ్రమ ఫలితంగా ఈరోజు తెల్లవారుజాము సుమారు 6 గంటలకు వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న పొలాల్లో చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించారు. అనంతరం చిన్నారిని ఆమె తల్లి బి. కళ్యాణికి క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, ఋూ గారు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 ద్వారా వెంటనే సమాచారం అందించడం వల్ల పోలీసులు వేగంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా గుర్తించగలిగారని తెలిపారు. ప్రజలు ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణ కోసం నంద్యాల జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ గాలింపు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. జిల్లా పోలీసు కార్యాలయం,నంద్యాల.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందితేనే దేశానికి ఉత్తమ భవిష్యత్తు

**కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబులి**

**నారాయణ విద్యాసంస్థల పాఠశాలలో ఘనంగా 'ఇన్వెస్టిచర్ సెర్మనీ' బాధ్యతల స్వీకరణోత్సవం**





**(కాకినాడ, జూలై 20:)(ప్రజా జ్యోతి)**విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థానాలకు చేరుకోవాలంటే కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు , క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం ఎంతో అవసరమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. సోమవారం కాకినాడ నగరంలోని నారాయణ విద్యాసంస్థల పాఠశాలలో నూతన విద్యార్థి ప్రతినిధుల బాధ్యతల స్వీకరణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల ద్వారా ఉత్తమ విద్యార్థి నాయకులుగా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లకు బ్యాడ్జీలు, సాష్‌లు, మెడల్స్ ప్రదానం చేసే కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల రామస్వామి బాబు విద్యార్థులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. "నాయకత్వం అనేది కేవలం ఒక హోదా లేదా పదవి మాత్రమే కాదు. అది పూర్తి బాధ్యతతో కూడిన సేవాభావం. పాఠశాల దశలోనే ఇటువంటి నాయకత్వ అవకాశాలు లభించడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి దిక్సూచి వంటి నాయకులవుతారని, అందుకే ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే నిజాయితీ, క్రమశిక్షణ, సేవా దృక్పథం, సమయపాలన వంటి ఉన్నతమైన విలువలను అలవర్చుకోవాలని ఆయన హితవు పలికారు. విద్యార్థులు కేవలం మార్కుల కోసమే పరిమితం కాకుండా, చదువుతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందించుకోవాలని రామస్వామి బాబు సూచించారు. పాఠశాల కల్పించే ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు మరియు తాము చదివిన విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి నాయకులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లైఫ్ స్కిల్స్ విభాగం**

ఈ కార్యక్రమాన్ని నారాయణ విద్యాసంస్థల లైఫ్ స్కిల్స్ విభాగం మరియు హెచ్‌ఆర్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఎంతో క్రమశిక్షణతో, ఆకట్టుకునేలా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, నాయకత్వ ప్రతిభను వెలికితీయడంలో నారాయణ విద్యాసంస్థలు తీసుకుంటున్న చొరవను పలువురు అభినందించారు. ఎన్నికైన విద్యార్థి నాయకులు పాఠశాల నిబంధనలకు కట్టుబడి ఉంటామని, తోటి విద్యార్థుల పురోభివృద్ధికి సహకరిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ వైభవ వేడుకలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం కె. రాఘవేంద్రరావు, ప్రిన్సిపాల్స్ పి. రవికుమార్, మోహిని, సుస్మిత రాజ్, మూర్తి, రామ తులసి, సఫోర పాల్గొన్నారు. వారితో పాటు పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకాపల్లి దేవి సూర్యప్రకాశ్, ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, ప్రముఖ నాయకులు పల్నాటి మధు, వడ్డీ రాజశేఖర్, విద్యాసంస్థల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లీగల్ వ్యాపారం ముసుగులో ఇల్లీగల్ దందా








**గొల్లప్రోలులో షాపు కత్తిపూడిలో గోడౌన్**

**అధికారుల అండతో అపూర్వ సోదరుల 'ప్యారాకాట్' డెన్**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణానికి చెందిన ఇద్దరు అపూర్వ సోదరులు ప్రభుత్వ నిషేధిత పారాకాట్ గడ్డి మందు వ్యాపారం జోరుగా సాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అంజనీ పుత్రుడు పేరుతో స్థానికంగా హోల్ సేల్ వ్యాపార సంస్థ ఏర్పాటు చేసిన వీరు పైకి వైట్ బిజినెస్ చేస్తున్నట్లు అందర్నీ నమ్మిస్తూ లోపల మాత్రం 'ప్యారాకాట్' బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపి విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాకినాడ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాల్లో కూడా అక్రమ వ్యాపార కార్యకలాపాలు యదేచ్ఛగా సాగిస్తూ అందినంతా దోచుకుంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలో కొంతమంది పురుగుమందుల షాపుల డీలర్లు చాటుమాటుగా పారాకాట్ విక్రయాలు జరపడాన్ని ఆసరాగా చేసుకొన్న ఇద్దరు అపూర్వ సోదరులు ఏకంగా గుజరాత్, ముంబై,హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి గుత్తగా నిషేధిత గడ్డి మందును దిగుమతి చేసుకొని జోరుగా విక్రయాలు సాగిస్తున్నట్లు తెలియ వచ్చింది. గొల్లప్రోలులో వీరిపై నిఘా ఉండటంతో శంకవరం మండలం కత్తిపూడి గ్రామంలో ఒక గోడౌన్ అద్దెకు తీసుకొని గుట్టు చప్పుడు కాకుండా గడ్డి మందును డంప్ చేసుకుంటూ ఇతర ప్రాంతాలకు హోల్ సేల్ గా తరలిస్తున్నట్లు పలువురు తెలిపారు. మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ గడ్డి మందు అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతోనే అపూర్వ సోదరులు ఈ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.




**గొల్లప్రోలులో లీగల్ బిజినెస్.. కత్తిపూడిలో అక్రమ నిల్వలు**

గొల్లప్రోలుకు చెందిన ఇరువురు సోదరులు స్థానికంగా లీగల్ వ్యాపారం నిర్వహిస్తూ అందరి కళ్లు కప్పుతున్నారు. పైకి చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నట్లు నమ్మిస్తున్న సోదరులు అసలు సిసలైన నిషేధిత గడ్డి మందు దందాను పక్కనే ఉన్న కత్తిపూడి కేంద్రంగా నడిపిస్తున్నట్లు విశ్వాసనీయంగా తెలియ వచ్చింది. నిషేధానికి ముందే కంపెనీలు వద్ద పెద్ద ఎత్తున (స్టాకు) పారాకాట్ నిల్వలు ఉండిపోవడం, ప్రస్తుతం గడ్డి మందు అమ్మకాలకు కంపెనీలకు అవకాశం లేకపోవడం వరంగా మారింది. దీంతో ముంబై, గుజరాత్,హైదరాబాద్ తదితర బడా కంపెనీల వద్ద నుండి అపూర్వ సోదరులు ఇద్దరు తక్కువ ధరకే పెద్ద ఎత్తున గడ్డి మందులు దిగుమతి చేసుకొని రహస్యంగా కత్తిపూడి లో గల గోడౌన్ కు తరలించి వివిధ ప్రాంతాల్లో డీలర్లకు అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు బలమైన ఆరోపణ వినిపిస్తున్నాయి. గొల్లప్రోలు అయితే పోలీసుల,వ్యవసాయ అధికారుల నిఘా ఉండే అవకాశం ఉండటంతో వీరు కత్తిపూడిలో ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నట్లు రహస్య గోడౌన్ కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం పారగాట్ గడ్డి మందుపై బ్యాన్ విధించడంతో దీన్నే అదునుగా భావించిన సోదరులు ఇరువురు డిమాండ్ ను బట్టి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తూ అందినంత దండుకుంటున్నారు. కత్తిపూడి గోడౌన్ నుండి చుట్టుపక్కల మండలాల డీలర్లకు,ఇతర జిల్లాల ప్రాంతాలకు కూడా పెద్ద ఎత్తున ఎగుమతులు చేస్తూ నువ్వు లక్షలు అందిస్తున్నట్లు వినికిడి.

**స్పందించని అధికారులు**

ప్రభుత్వం నిషేధించిన ప్రాణాంతక రసాయనాల అమ్మకాలు ఇంత బహిరంగంగా జరుగుతున్న స్థానిక వ్యవసాయ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్లు అందుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గొల్లప్రోలు లోని ఈ సోదరుల వ్యాపార సంస్థతో పాటు ముఖ్యంగా కత్తిపూడిలోని రహస్య గోడౌన్ పై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టాలని ప్రజలకు కోరుతున్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్,

**కలెక్టర్, ఎమ్మెల్సీ సమక్షంలో నందిగ్రామ సమంత కు 3 గ్రాముల బంగారు కమ్మలను అందజేసిన మంత్రి ఫరూక్,**



**నంద్యాల, జూలై 20:**,ప్రజాజ్యోతీరాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. 2026 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 585 మార్కులకు పైగా సాధించే ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, కస్తూర్బా పాఠశాలల నంద్యాల బాలికలలో ఒకరికి 3 గ్రాముల బంగారం బహూకరిస్తామని ఈ ఏడాది ఫిబ్రవరిలో మంత్రి గారు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు, నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి, పదవ తరగతి ఫలితాలలో 589 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నందిగ్రామ సమంత అనే విద్యార్థినికి మంత్రి ఫరూక్ హామీ ఇచ్చిన బంగారాన్ని అందజేశారు.ఈరోజు నంద్యాల చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు మరియు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి గారి సమక్షంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు విద్యార్థిని సమంత కు 3 గ్రాముల బంగారు కమ్మలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థినులు చదువులో రాణించాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతిని ప్రకటించామని, సమంత లాంటి విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఉర్దూ డిఐ అస్మద్దీన్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దారి లేకుండా దిగ్బంధనం చేసిన తలారి.

**తలారి దౌర్జన్యానికి తన భర్త మృత్యువాత పడినట్లు ఓ మహిళా ఆవేదన.**



**నంద్యాల శిరివెళ్ల ప్రజాజ్యోతి:జులై=20 సిరివెళ్ల :** రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామ తలారి నిర్వాకం కారణంగా నిండు ప్రాణం బలైనట్లు బాధిత మహిళ మొరపెట్టుకున్నది తలారి దౌర్జన్యం అన్యాయం కారణంగా మనోవేదనకు గురై తన భర్త మృత్యువాత పడ్డాడని అర్జీ ద్వారా అధికారులకు మొరపెట్టుకున్న ఓ సంఘటన వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో ఓ ఆర్యవైశ్య కుటుంబానికి రాకపోకలు లేకుండా ఇంటిని దిగ్బంధనం చేసిన సంఘటన సిరివెళ్ల మండలములో సంచలనం రేపింది. గత కొద్ది రోజులుగా తన ఇంటికి రాకపోకలు లేవని బండరాళ్లు అడ్డంగా పాతి 100 సంవత్సరాలుగా రాకపోకలు సాగించిన ఇంటిని విగ్బంధనం చేశాడని ఈ సంఘటనపై మానసిక వేదనతో తన భర్త మృతి చెందినట్లు చిన్న వీరమ్మ అర్జీ ద్వారా తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తూ రాకపోకలు సాగించిన ఇంటికి దారి లేదని తలారి శ్రీనివాసులు వెంకట రామయ్య రమణమ్మ తదితరులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు అర్జీలో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తన ఇంటికి రాకపోకలు పునరుద్ధరించాలని మహిళ మొరపెట్టుకున్నది

## నేల బెలుం మల్లేశ్వర స్వామికి సహస్ర ఘటాభిషేకం.



**బనగానపల్లె, జూలై .20 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోనే కొలిమిగుండ్ల మండలం బందార్ల పల్లె సమీపంలో గల నేల బెలుం శ్రీ మల్లేశ్వర స్వామి వారికి సోమవారం భక్తులు సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. వర్షాలు కురియక ఇబ్బందులు పడుతున్న రైతులు ఆలయ అర్చకులు రవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారికి సోమవారం రోజు సహస్ర ఘటాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మదనంతపురం. మరియు బందార్లపల్లె .గ్రామానికి చెందిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిందెలతో నీటిని తెచ్చి శ్రీ మల్లేశ్వర స్వామి వారిని అభిషేకించారు. శ్రీ భ్రమరాంబ దేవికి కూడా కుంకు మార్చనలు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు మహిళలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## పిజిఆర్ఎస్ లో ఇచ్చిన అర్జీలు పరిష్కారం




**హాలహర్వి జూలై 20, ప్రజాజ్యోతి ;**-పిజిఆర్ఎస్ లో ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని తాహాశీల్దార్ ఓంకారేశ్వర ప్రసాద్ అన్నారు. వీఆర్వోలకు, బి ఎల్ వో లకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ పగడ్బందీగా నిర్వహించాలన్నారు.చనిపోయిన ఓటర్లను తొలగించాలని శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓటర్ కలిగిన వారిని గుర్తిస్తూ ఓటర్ జాబితాలో మార్క్ చేసుకోవాలన్నారు.ఈ నెల 24 తేదీన చివరి రోజు అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ ఐ రాజశేఖర్ గౌడ్,వీఆర్వోలు తలారులు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు పీపీపీ విధానంపై ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీకి లేదు

**పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,**



**నంద్యాల ప్రజాజ్యో తి జులై=20** మీరు సీఎంగా ఉన్న ఐదేళ్లలో పిపిపి విధానాన్ని ఎప్పుడైనా వ్యతిరేకించారా గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను ప్రైవేట్ సంస్థకు విక్రయించినప్పుడు ఈ సిద్ధాంతాలు ఎక్కడికి వెళ్లాయి? పారదర్శకత లేకుండా, అడ్డగోలుగా 2 బెర్తులను జేయస్ డబ్యు సంస్థకు అప్పగించినప్పుడు ప్రజా ప్రయోజనాలు గుర్తుకు రాలేదా? వైసీపీ హాయాంలో 95% రామాయపట్నం పోర్టులు పూర్తయ్యాయనేది అవాస్తవంలి జూన్ 2024 నాటికి పోర్టు పనులు 50% మాత్రమే పూర్తి.. కూటమి ప్రభుత్వం వచ్చాక 80.50% వరకు పూర్తి చేశాం., పిపిపి అంటే పోర్టుల అమ్మకం కాదు, దేశంలో 91% పోర్టులు ఇదే విధానంలో విజయవంతంగా నడుస్తున్నాయి. కృష్ణపట్నం, కాకినాడ, గంగవరం వంటి పోర్టులు 29 ఏళ్లుగా పిపిపివిధానంలోనే విజయవంతంగా పనిచేస్తున్నాయి రాబోయే రోజుల్లో 3 గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధికి రూ. 50 వేల కోట్లకు పైగా పెట్టుబడులు అవసరం పిపిపి ద్వారానే పెట్టుబడులు, ఉద్యోగాలు, ప్రభుత్వ ఆదాయం మెరుగవుతాయిలి రామాయపట్నం పోర్టును అమ్మేస్తున్నారని మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి ఎంతమాత్రం లేదు... ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు ఇష్టారీతిన తెగనమ్మిన చరిత్ర వైసీపీదేనని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. రామాయపట్నం పోర్టుపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో సాక్షి పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా అసత్యాలతో, వక్రీకరణలతో నిండి ఉందన్నారు.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జగన్ మోహన్ రెడ్డి తన సొంత మీడియాను మరోసారి వేదికగా ఉపయోగించుకోవడం అత్యంత దురదృష్టకరమని ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనను కుంభకోణాలమయం చేసిన, జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై అవే విమర్శలు చేస్తుంటే, ప్రజలు నవ్వుకుంటున్నారని మంత్రి తెలిపారు.. రామాయపట్నం పోర్టుపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు పూర్తిగా విరుద్ధం. గత వైసీపీ ప్రభుత్వం పోర్టుల పేరుతో ఏ విధంగా వ్యవహరించిందో ప్రజలందరికీ బాగా తెలుసన్నారు.. గంగవరం పోర్టులో ప్రభుత్వానికి ఉన్న 10.40 % వాటాను అదానీ సంస్థకు విక్రయించినది ఎవరో జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. 023లో ఎలాంటి పారదర్శక టెండర్ విధానం లేకుండా, ప్రభుత్వ ప్రయోజనాలు పట్టకుండా 2 బెర్తులను ప్రైవేట్ సంస్థ జేయస్ డబ్ల్యు అప్పగించింది ఎవరని మంత్రి ప్రశ్నించారు.? ప్రభుత్వానికి కనీస ఆదాయం, రెవెన్యూ షేర్, ఈక్విటీ వాటా లేకుండా ఒప్పందాలు చేసిన ప్రభుత్వం మీదీ కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇవన్నీ మరిచిపోయి ఇప్పుడు ప్రజలకు నీతులు చెప్పడం రాజకీయ అవకాశవాదం తప్ప మరోటి కాదని ప్రతిపక్ష నేతకు మంత్రి చురకలు అంటించారు. రామాయపట్నం పోర్టు విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వానికి దీర్ఘకాలిక ఆదాయం వచ్చేలా రూపొందించబడ్డాయని తెలిపారు.. రూ.1,500 కోట్ల ముందస్తు ప్రీమియం, రాబడి భాగస్వామ్యం, కనీస గ్యారెంటీ ఆదాయం (ఎంజి ఆర్), 12 శాతం తగ్గని ఈక్విటీ వాటా వంటి నిబంధనలను ఒప్పందంలో స్పష్టంగా పొందుపరుస్తున్నామనే విషయం గుర్తెరగాలన్నారు. అలాగే వివిధ దశల్లో కాంట్రాక్టర్ పెట్టే పెట్టుబడి సుమారు రూ. 20 వేల కోట్లలో కూడా 12 % ఈక్విటీ వాటా ప్రభుత్వానికే దక్కుతుందనే, ఆలోచన లేకుండా, అవగాహన రాహిత్యంతో మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రామాయపట్నం పోర్టు అభివృద్ధి పనులు '95 % పూర్తయ్యాయి' అనే వైసీపీ నేతల ప్రచారం పూర్తిగా అవాస్తవం. గత ఐదేళ్లలో రామాయపట్నం పోర్టు భౌతిక ప్రగతి కేవలం 50 శాతం మాత్రమే. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత వేగవంతంగా పనులు చేపట్టి, 20 నెలల్లో 80.50 % వరకూ పూర్తి చేశాం... భూసేకరణను కూడా గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేయగా, తామే పూర్తి చేశామన్నారు.. మొత్తంగా గత రెండేళ్లలోనే సుమారు 30 % అదనపు ప్రగతి సాధించామని వెల్లడించారు.. పోర్టు విస్తరణకు భూములను ఎకరా రూ. 1 కే ఇచ్చేస్తున్నారనడం కూడా ప్రజలను భయాందోళనలకు గురిచేసే రాజకీయ దుష్ప్రచారం మాత్రమేనన్నారు. ఇది సాధారణ భూమి విక్రయం ఎంత మాత్రం కాదని, దీర్ఘకాలిక కన్సెషన్ ఒప్పందంలో భాగంగా పెట్టుబడులు, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, ప్రభుత్వానికి నిరంతర ఆదాయం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన విధానమని తెలిపారు. 12 % నాన్-డైల్యూటబుల్ ఈక్విటీ ద్వారా ప్రతి దశలోనూ ప్రభుత్వానికి వాటా ఉంటుందన్నారు.. యాజమాన్య హక్కులు మాత్రం పూర్తిగా ప్రభుత్వ అధీనంలోనే ఉంటాయనే విషయం గుర్తించుకోవాలన్నారు.పీపీపీ అంటే "అమ్మకం" ఎంత మాత్రం కాదు... రాష్ట్రానికి లాభం తీసుకొచ్చే అభివృద్ధి భాగస్వామ్యం (పిపిపి) మాత్రమే.. నేడు గ్లోబల్ గా ఇదే విధానం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. పిపిపివిధానం లోనే నేడు దేశంలోని అధిక శాతం పోర్టులు పనిచేస్తున్నాయి. దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతున్న పిపిపి విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అము చేస్తే అది తప్పు ఎలా అవుతుందని మంత్రి ప్రశ్నించారు. దేశం మొత్తంలో నేడు 119 పోర్టులు పనిచేస్తుండగా, వీటిలో 108 పోర్టులు, అంటే దాదాపు 91 %, పిపిపివిధానంలోనే నిర్వహించబడుతున్నాయి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న అన్ని నాన్-మేజర్ పోర్టులు పిపిపి నమూనాలోనే ఆఫరేషన్లు సాగుతున్నాయి... గుజరాత్‌లో కూడా దాదాపు 90 శాతం పోర్టులు పిపిపి విధానంలోనే విజయవంతంగా నడుస్తున్నాయి దేశమంతా అనుసరిస్తున్న విధానం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే తప్పు అని ప్రతిపక్షం విమర్శలు చేయడం ప్రజలను మోసం చేయడమే.ఆంధ్రప్రదేశ్‌లో పిపిపి విధానం ఈరోజు కొత్తగా ప్రారంభమైనది కాదు. 29 ఏళ్లుగా ఇదే నమూనాలో కృష్ణపట్నం, కాకినాడ, గంగవరం వంటి పోర్టులు విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఈ పోర్టుల ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు, ఉపాధికి ఎంతో మేలు జరిగిన మాట వాస్తవం.. గత ఐదేళ్లు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పిపిపివిధానాన్ని ఎందుకు వ్యతిరేకించలేదు ? అప్పట్లో మంచిగా కనిపించిన విధానం, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండగా చెడ్డదిగా ఎలా మారిందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పీపీపీ విధానంను అనుసరించి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదేదో ద్రోహమన్నట్లు ప్రవర్తిస్తున్న మీ రెండు నాల్కల ధోరణిని ప్రజలు గమనిస్తున్నారనే విషయం మర్చిపోవద్దు... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు అభివృద్ధి చేస్తున్న మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలంటే దాదాపు రూ. 50 వేల కోట్లకు పైగా పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై మొత్తం ఆర్థిక భారం వేయకుండా, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతూ, ప్రపంచస్థాయి పోర్టులను నిర్మించడమే పిపిపి విధానం లక్ష్యమన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయి, వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి, పోర్టు ఆధారిత పరిశ్రమలు ఏర్పడతాయి, ఎగుమతులు పెరుగుతాయి, ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామి మారిటైమ్ హబ్‌గా ఎదుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు..ఎరు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్తులను ఇష్టారీతిన ప్రైవేటు సంస్థలకు తెగనమ్మితే.. తాము మాత్రం పారదర్శక టెండర్లతో, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు ఉద్యోగాలు వచ్చేలా, రాష్ట్ర భవిష్యత్తు బలపడేలా ఒప్పందాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.. అదే మీ పాలనకు... మా పాలనకు ఉన్న ప్రధాన వ్యత్యాసమని మంత్రి తెలిపారు.

# ధాన్యం వ్యాపారి అరెస్ట్: రూ. లక్షల మోసం కేసులో గొల్లప్రోలు పోలీసుల చర్య

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, జూలై 20: (ప్రజా జ్యోతి)** రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఆపై డబ్బులు చెల్లించకుండా ఉద్దేశపూర్వకంగా మోసం చేసి పరారైన ఒక పెద్ద ధాన్యం వ్యాపారిని గొల్లప్రోలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ మీడియాకు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం, పసివేదల గ్రామానికి చెందిన దుద్దిపూడి సూరిబాబు (51, తండ్రి: భాస్కరరావు) అనే వ్యక్తి ధాన్యం వ్యాపారం చేస్తుంటాడు. గొల్లప్రోలు గ్రామంలో స్థానిక రైతుల నుంచి ధాన్యం సేకరించే కమీషన్ వ్యాపారి పిండి ధనరాజు వద్ద నుంచి సూరిబాబు భారీ మొత్తంలో ధాన్యాన్ని కొనుగోలు చేశాడు. మొత్తం 10,983 ధాన్యం బస్తాలను, వాటితో పాటు 1,354 నూకల బస్తాలను సూరిబాబు ధనరాజు వద్ద నుండి తీసుకున్నాడు.






**డబ్బులు ఎఓగొట్టి పరారీ:**

ఈ విధంగా సేకరించిన ధాన్యం, నూకల బస్తాలను సూరిబాబు వివిధ రైస్ మిల్లర్లకు అమ్మివేశాడు. వారి వద్ద నుండి పూర్తి స్థాయిలో సొమ్మును వసూలు చేసుకున్నాడు. అయితే, తనకు ధాన్యం సరఫరా చేసిన పిండి ధనరాజుకు ఇవ్వాల్సిన మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే దఫదఫాలుగా చెల్లించాడు. మిగిలిన భారీ బకాయి మొత్తాన్ని ఇవ్వకుండా, ఉద్దేశపూర్వకంగానే మోసం చేయాలనే సంకల్పంతో కాలయాపన చేస్తూ వచ్చాడు. బాధితుడు డబ్బుల కోసం ఒత్తిడి చేయడంతో సమాధానం చెప్పకుండా సూరిబాబు పరారయ్యాడు.

**పోలీసుల దర్యాప్తు -- అరెస్ట్**

బాధితుడి ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 114/2026, 318 (4) (భారతీయ న్యాయ సంహిత) కింద మోసం కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టిన గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ, తన సిబ్బందితో కలిసి నిందితుడు దుద్దిపూడి సూరిబాబును మధ్యవర్తుల సమక్షంలో విజయవంతంగా అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన నిందితుడిని వైద్య పరీక్షల అనంతరం, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం పిఠాపురంలోని జేఎఫ్సీఎం కోర్టు ముందు హాజరుపరుస్తున్నట్లు ఎస్సై ఎన్. రామకృష్ణ పత్రికా ప్రకటన లో స్పష్టం చేశారు. రైతులను, స్థానిక వ్యాపారులను నమ్మించి మోసాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్ఐ .ఎన్. రామకృష్ణ హెచ్చరించారు.

## నంద్యాలలో ఘనంగా జిల్లాస్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం 2025-26,

**ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు, చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్,**

**హాజరైన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మరియు విద్యాశాఖ అధికారులు,**




**నంద్యాల, జూలై 20:** ప్రజాజ్యోతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ (నంద్యాల జిల్లా) ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించేందుకు ఉద్దేశించిన "జిల్లాస్థాయి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల పురస్కారం 2025-26 కార్యక్రమం ఈరోజు నంద్యాల చాబోలు రోడ్డులోని ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీమతి రాజకుమారి గణియా ఐఎఎస్ పాల్గొనడం జరిగింది . ఈ సభలో మంత్రి ఫరూక్ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు చేతుల మీదుగా సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ మరియు నగదు చెక్కును పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించి నంద్యాల జిల్లా కీర్తిని పెంచిన విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్' గా అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందని హామీ ఇచ్చారు.

**కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ**

కష్టపడి చదివి ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ అవార్డులు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ఊతాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మంత్రి ఫరూక్ భోజనం చేశారు ఈ ప్రతిభా పురస్కారాల మహోత్సవంలో ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల జిల్లా డీఐఈఓ బి. శంకర్ నాయక్ , జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, ఉర్దూడిఐ అస్మద్దీన్ ఇతర ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత..!!





**జి.కొండూరు :(జులై 20,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు భారంగా మారకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కుంటముక్కల గ్రామానికి చెందిన కె.సన్నీ కుమార్ కు రూ.1,53,929, కూనపరాజు పర్వ గ్రామానికి చెందిన పి.నాగేశ్వరరావుకు రూ.1,61,137, తుమ్మలపాలెం గ్రామానికి చెందిన సిహెచ్.గిరి ప్రసాద్ కు రూ.2,05,116, నాగులూరు గ్రామానికి చెందిన ఎం.బాబు కు రూ.2,55,867 విలువైన ఎల్.ఓ.సి పత్రాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్హులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎల్.ఓ.సిలు అందుకున్న లబ్ధిదారులు తమకు వైద్య సహాయం అందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పరిష్కారానికి చర్యలు...!!




**జి.కొండూరు :(జులై 20,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు గారి ఆదేశాల మేరకు జి.కొండూరు మండలంలోని జంగాలబజార్ ప్రాంతంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాల జీవన పరిస్థితులను సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కొరత, నివాస పరిస్థితులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై వివరాలు సేకరించారు.జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు పజ్జూరు శ్రీనివాసరావు,ఉయ్యూరు నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, బీసీ సెల్ నాయకులు పటాపంచల నరసింహారావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) తదితరులు ఈ పర్యటనలో పాల్గొని స్థానిక ప్రజలతో మాట్లాడారు. తమ కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లోనే నివసిస్తున్నాయని, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు నివాసితులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం నాయకులు సంబంధిత అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రిబ్కా రాణి మాట్లాడుతూ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు సూచనల మేరకు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.పేద ప్రజల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు గారు నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం ద్వారా అవసరమైన చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి, నీటి కుళాయిలు ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ రాయుడుపాలెంలో 'నయారా ఎనర్జీ' పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ




**కాకినాడ రూరల్, (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం జంక్షన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'నయారా ఎనర్జీ' (శ్రీసూరంపూడి ఆయిల్ ఏజెన్సీ) పెట్రోల్ బంక్‌ను కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ సోమవారం వైభవంగా ప్రారంభించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య ఆయన రిబ్బన్ కట్ చేసి ఈ ఇంధన విక్రయ కేంద్రాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చారు.

### నాణ్యమైన సేవలతో నమ్మకాన్ని గెలవాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ, రాయుడుపాలెం జంక్షన్ మరియు దాని పరిసర ప్రాంతాల ప్రజలకు, వాహనదారులకు ఈ కేంద్రం ద్వారా అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన ఇంధన సేవలు లభిస్తాయని ఆకాంక్షించారు. వ్యాపారంలో లాభాలతో పాటు వినియోగదారుల నమ్మకం ఎంతో ముఖ్యమని, కొలతల్లోనూ, నాణ్యతలోనూ పారదర్శకతను పాటిస్తూ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధునిక వ్యాపార సంస్థల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

### వినియోగదారుల తృప్తే మా లక్ష్యం

సూరంపూడి చంద్రశేఖర్శ్రీసూరంపూడి ఆయిల్ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ సూరంపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన 'నయారా ఎనర్జీ' బ్రాండ్‌ను కాకినాడ జిల్లా ప్రజలకు తమ ఏజెన్సీ ద్వారా పరిచయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతికతతో, కచ్చితమైన కొలతలు, నాణ్యమైన పెట్రోల్, డీజిల్ మరియు మెరుగైన కస్టమర్ సేవలను అందించడమే తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. తమపై నమ్మకంతో విచ్చేసిన అతిథులకు, స్థానిక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ చిట్టూరి విజయ ప్రకాష్, బీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు జన సేన పార్టీ నాయకులు తాటికాయల బుజ్జి, మాదారపు తాతాజీ, కూటమి పార్టీల ముఖ్య నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, కార్యకర్తలు మరియు రాయుడుపాలెం గ్రామ ప్రజలు తరలివచ్చి నూతన పెట్రోల్ బంక్ నిర్వాహకులను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రముఖ యూట్యూబర్ జయకృష్ణకు తీవ్ర గాయాలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 20 (ప్రజా జ్యోతి)** కడప – చెన్నై జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.సిద్ధవటం మండలం మాధవరం గ్రామానికి చెందిన '999 ఇండియా' యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు జయకృష్ణ కడప నుంచి కారులో స్వగ్రామానికి వస్తుండగా, కోతుల తూము (కోతుల మోరి) సమీపంలో రాజంపేట వైపు నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం జయకృష్ణ కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌లో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సిద్ధవటం ఎస్ఐ హారిక కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం విచారణ జరుపుతున్నారు.

## ఉటుకూరు కేవీకేలో నాబార్డ్ ఆధ్వర్యంలో రెండో విడత రెండు వారాల చిరుధాన్యాల శిక్షణ ప్రారంభం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 20:** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), కడప-1, ఉటుకూరులో నాబార్డ్ సహకారంతో "చిరుధాన్యాలతో స్వయం ఉపాధి" అంశంపై రెండో విడత రెండు వారాల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది.కార్యక్రమానికి కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి, నాబార్డ్ ప్రాజెక్టు బాధ్యురాలు డాక్టర్ వి. శిల్పకళ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. చిరుధాన్యాల ఆధారంగా విలువ పెంచిన ఉత్పత్తులను తయారు చేసి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని శిక్షణార్థులకు సూచించారు. శిక్షణ ప్రారంభంలో పాల్గొనేవారికి ముందస్తు పరీక్ష నిర్వహించారు. అనంతరం ఉటుకూరు వ్యవసాయ సాంకేతిక శిక్షణ, సలహా కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్. కృష్ణప్రియ చిరుధాన్యాల ఆధారిత విలువ పెంచిన ఉత్పత్తుల ద్వారా ఉపాధి అవకాశాలపై సాంకేతిక అవగాహన కల్పించారు. గ్రామీణ యువత, మహిళా సంఘాలు, రైతులు చిరుధాన్యాల ఆధారిత సూక్ష్మ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలను వివరించారు.తదుపరి వ్యవస్థాపకత పరిచయం, దాని ప్రాముఖ్యతపై వివరించి, సంప్రదాయ చిరుధాన్య ఆహార పదార్థాల తయారీలో ప్రత్యక్ష శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. శిల్పకళ, డాక్టర్ ఎన్. కృష్ణప్రియ, పరిశోధన సహాయకురాలు ఎం. జాంబవి పాల్గొన్నారు. శిక్షణలో మొత్తం 25 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

## శ్రీ నేల బెలుం మల్లేశ్వర స్వామికి సోమవారం పూజలు.



**బనగానపల్లె :జులై=20 ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండలంలోని బంధార్ల పల్లె సమీపంలో వెలిసి ఉన్న శ్రీ నేల బెలుం మల్లేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పూజలు నిర్వహించారు. పవర్ గ్రైడ్ ఇంజనీరింగ్ క్రాంతి కుమార్ వారు శ్రీ నేల బెలుం మల్లేశ్వర స్వామి దేవస్థానం చేరుకొని అభిషేకాలు అర్చనాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశంలో ముఖ్యఅతిథిగా టిడిపి నాయకుడు యాతం కళ్యాణ్ రెడ్డి. హాజరయ్యారు. ఈ సమావేశంలో పవర్ గ్రైడ్ వారితో శ్రీ నేల బెలుం మల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై చర్చించారు.

## ముద్రగడ కుటుంబాన్ని పరామర్శించిన వంగవీటి రాధా,ఉండవల్లి అరుణ్‌కుమార్



**కాకినాడ జిల్లా జూలై 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం కిర్లంపూడిలో మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను వంగవీటి మోహనరంగా కుమారుడు వంగవీటి రాధా,మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ముద్రగడ కుటుంబ సభ్యులు ముద్రగడ గిరిబాబు,బాలులను కలిసి సానుభూతి తెలిపారు.పద్మనాభంతో తమకు ఉన్న అనుబంధం, ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను వారితో పంచుకున్నారు.అనంతరం స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన సేవలను ప్రజా జీవితాన్ని స్మరించుకున్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలోని దళితవాడలో మురికి కాలువలు వెంటనే వేయాలని



**గుంతకల్లు జూలై 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామం నందు దళితవాడలో సోమవారం సామాజిక శంఖారావం అధ్యయన బృందం పర్యటించడం జరిగింది. ఈ బృందానికి దళిత కాలనీవాసులు సైడ్ కాలువలు లేక వర్షాలకు నీరన్ని ఇల్లలోకి చేరుతున్నాయి దీనివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాము, మురికి నీరు కూడా బయటికి పోయే మార్గం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే మాకు సైడు కాలువలు, రోడ్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు, మురికి నీరు పోయే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత కాలనీవాసులు బృందంకి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు బి శ్రీనివాసులు, పట్టణ నాయకులు మారుతి ప్రసాద్, సురేంద్ర, భాష మరియు తిమ్మాపురం దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.

# జీవో 396 ను రద్దు చేయాలి

దస్తావేజు లేఖర్ల ఆందోళన రిజిస్ట్రేషన్ల సేవా కేంద్రాలు వద్దు
- పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టిన దస్తావేజు లేఖర్లు
- రిజిస్ట్రేషన్ల సేవా కేంద్రాలతో సంక్షోభంలో దస్తావేజు లేఖర్లు
- ఆమదాలవలస దస్తావేజు లేఖర్ల యూనియన్ అధ్యక్షులు మొదలవలస వేణుగోపాల రావు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసే జీవో 396 ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆమదాలవలస దస్తావేజు లేఖర్ల యూనియన్ అధ్యక్షులు మొదలవలస వేణుగోపాల రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర దస్తావేజు సంఘం పిలుపుమేరకు ఆమదాలవలస లో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించి నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఎన్నో ఏళ్లుగా దస్తావేజు రచనే వృత్తిగా చేసుకుని ఉన్న లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. గత 40 ఏళ్లుగా డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సహకరిస్తూ దస్తావేజుల తయారీ ఉత్తర డాక్యుమెంటేషన్ పనులను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జీవో 396 ద్వారా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తే దస్తావేజు లేఖర్ల పరిస్థితి తీవ్ర సంక్షోభం లో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని దస్తావేజు లేఖర్ల లైసెన్సులను పునరుద్ధరించాలని కోరారు. ఈ నెల 31 వ తేదీ వరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యల పట్ల ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కరకవలస తిరుపతి రావు వద్దేపల్లి శ్రీనివాస్ రావు నాగరాజు నానుపాత్రుని సురేష్ తేజేశ్వర రావు దస్తావేజు లేఖర్ల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# డిఆర్ఓ ను కలిసిన యండి పియస్ రాష్ట్ర కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లాలఇన్చార్జి



**తిరుపతి జూలై 20 ప్రజా జ్యోతి** యండి పియస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ ను కలిసిన యండి పియస్ రాష్ట్ర కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లాలఇన్చార్జి పురుషోత్తం, తిరుపతి జిల్లా ఇన్చార్జి సుండుపల్లి రవి, తిరుపతి జిల్లా అధ్యక్షులు గురుశంకర ప్రసాద్, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్, పెనగలూరు మండల ఉపాధ్యక్షులు నవీన్ , వీరందరూ డిఆర్ఓ సార్ గారిని కలిసి తిరుపతి జిల్లా పెనగలూరు మండలం పాతపల్లి అరుంధతి వాడ వాడుకు గత 150 సంవత్సరాల నుంచి సర్వేనెంబర్1126 లో 71 సెంటు భూమిని ఆ గ్రామానికి స్మశాన వాటిక స్థలంగా కేటాయించారు. ఎన్నో తరాల నుంచి అరుంధతి వాడలో చనిపోయిన మాదిగ ప్రజలను ఆ స్మశాన వాటికలో దహన క్రియలు చేసి శవాలను పూడ్చేవారు అప్పటినుంచి ఆ గ్రామంలో స్మశానకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేవనెత్తలేదు గత 20 సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన చెందిన కిరణ్ నాయుడు మరియు లక్ష్మయ్య నాయుడు అనువారు అరుంధతి వాడకు సంబంధించినటువంటి స్మశానవాటికను ఆక్రమించి తన భూమికి ఆనుకోనున్న ఈ స్మశాన వాటిక స్థలానికి కంచి వేశారు. మేము వారిని అడ్డుపడి అడగగా వారు అగ్రకులసులనే అహంకారం మరియు రాజకీయ పలుకుబడి అధికారుల సైతం వారి చేతిలో ఉన్నారని మాదిగ ప్రజలైన మా పైన దాడులు చేసి కులం పేరుతో దూషించి మీకు దిక్కున చోటు చెప్పుకోండి అని బెదిరించడం జరిగినది. ఈ విషయమై గతంలో ఎంతోమంది రెవెన్యూ అధికారులకు మరియు గ్రామా వీఆర్వో గారికి పిర్యాదు చేసిన సమస్య పరిష్కరిస్తాము అని చెబుతారు కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు కావున తిరుపతి జిల్లా డిఆర్ఓ సార్ అయిన మీరు ఈ యొక్క సమస్య విషయమై సంబంధిత మండల ఎమ్మార్వో గారితో మాట్లాడి అరుంధతి వార్డుకు కేటాయించిన 71 సీట్లు భూమి స్మశాన వాటిక ను సర్వే చేయించి కొలిచే ఆ భూమి ఆ గ్రామానికి చెందిన విధంగా తగు చర్యలు తీసుకోవాలని యండి పియస్ నాయకత్వం తరపున కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె. మోహన్ కే. వెంకటరమణ ఎం .గిరి బాబు వై. నరసింహులు వై. హరిబాబు ఆయన వారు పాల్గొన్నారు.

# నాణ్యత విషయంలో రాజీ ఉండదు

- అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు
- రూ 1.80 కోట్లతో బొబ్బిలిపేట--వెదుళ్లవలస నూతన బీటీ రహదారి
- రహదారుల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్
- గ్రామీణ ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం
- నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు
- నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్





**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస మండలంలో బొబ్బిలిపేట నుండి వెదుళ్లవలస గ్రామాల వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన బీటీ రహదారి నిర్మాణ పనులను ఆముదాలవలస శాసనసభ్యులు , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణంలో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, బీటీ పొర మందం, పనుల ప్రమాణాలు, నిర్మాణ విధానాన్ని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజా ధనం వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. బొబ్బిలి పేట--వెదుళ్లవలస రహదారి పూర్తయితే గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలకు వెళ్లే ప్రజలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# బి.మఠంలో మృతిచెందిన ఇద్దరు దళిత యువకుల కుటుంబాలకు అండగా తహసీల్దార్ కార్తీక్

నిత్యావసర సరుకుల పంపిణీ.. ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జులై 20** మండల పరిధిలో ఇటీవల తెలుగు గంగ కాలువలో మృతిచెందిన ఇద్దరు దళిత యువకుల కుటుంబాలను బి.మఠం తహసీల్దార్ కె. కార్తీక్ సోమవారం పరామర్శించారు. ముడుమాల గ్రామానికి చెందిన కొదూరు సతీష్ కుటుంబాన్ని, గుండాపురం గ్రామానికి చెందిన పందిటి ఓబులేష్ కుటుంబాన్ని వారి నివాసాలకు వెళ్లి కలిసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా స్థానిక దాతల సహకారంతో సమీకరించిన నిధుల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.10,000 చొప్పున అత్యవసర ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశారు.బాధిత కుటుంబాలు తీవ్ర విషాదంలో ఉన్న నేపథ్యంలో వారికి మానసిక ధైర్యం చెప్పిన తహసీల్దార్, ఈ క్లిష్ట సమయంలో సమాజం మొత్తం వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని తెలిపారు.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించి సంబంధిత శాఖల విచారణ కొనసాగుతోందని, వాస్తవాలు విచారణ అనంతరం వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు సుధాకర్ నవీన్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తమకు అండగా నిలిచిన స్థానిక దాతలకు, తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నరసింహ స్వామి అవతారంలో భక్తులకు జగన్నాధుని దర్శనం

- వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**జగన్నాధ రథయాత్ర మహోత్సవాలలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక మహారాజా మార్కెట్ ఆవరణంలో కోదండరామస్వామి ఆలయం లో జగన్నాధుని రథయాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు జగన్నాధ స్వామి నరసింహ స్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాధాచార్యులు, తోటపల్లి ఆలయ అర్చకులు పి గోపాల కృష్ణమాచార్యులు ( విశ్రాంతి అర్చకులు ) సుభద్ర ,బలరామ సహిత జగన్నాధ స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి ,వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కావడంతో జగన్నాధుని దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. జగన్నాధుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. జగన్నాధ రథయాత్ర ఉత్సవాలు సందర్భంగా ప్రతిరోజూ స్వామివారు వివిధ అవతారాల్లో దర్శనమిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకపోకలతో కళకళలాడగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాధ ఆచార్యులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ జగన్నాధ స్వామి రథయాత్ర వేడుకల్లో స్వామివారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నారన్నారు. జగన్నాధుడు ధర్మం వినయం ,భక్తి ,సమర్పణ భవానికి ప్రతీకగా నిలుస్తారని ఈ నెల 26 వ తేదీన స్వామివారి రథ యాత్ర ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు.

## పరమేశ్వరుని సన్నిధిలో భక్తి పరవశం.. భక్తులకు అన్నదాన సేవ

లక్ష్మి శరణ్య పుట్టినరోజు సందర్భంగా దాతల ఆధ్వర్యంలో అన్నదానం
ప్రతి సోమవారం సేవ కొనసాగిస్తామని ఆలయ కమిటీ వెల్లడి





**ఎటపాక, జూలై 20 (ప్రజాజ్యోతి):** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శివాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని పరమేశ్వరుడిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయం అంతా శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగామ గ్రామానికి చెందిన మేకల నాగేశ్వరావు--పుణ్యవతి దంపతులు, వారి కుమారుడు ముక్తేశ్వరరావు, కోడలు గంగాభవాని, వారి కుమార్తె లక్ష్మి శరణ్య పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి దాతలను అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## ఎమ్మిగనూరులో విషాదం

ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో తొమ్మిది నెలల
గర్భిణి మృతి కుటుంబ సభ్యులు ఆరోపణ



**ఎమ్మిగనూరు, జూలై 20 (ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు పట్టణం లో ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. తొమ్మిది నెలల గర్భిణి ఉరుకుందమ్మ మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యమే ఆమె మరణానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు పట్టణంలోని ముగతిపేటకు చెందిన ఉరుకుందమ్మను తొలి ప్రసవం కోసం కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న సమయంలో ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించిందని, అయితే సకాలంలో సరైన వైద్యం అందించకుండా చివరి నిమిషంలో ఆదోనికి తరలించాలని వైద్యులు సూచించారని బంధువులు చెబుతున్నారు. దీంతో ఆమెను అంబులెన్స్‌లో ఆదోనికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఈరన్న తెలిపారు.మృతురాలి మేనమామ ఈరన్న మాట్లాడుతూ, వైద్యుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్య వైఖరే ఉరుకుందమ్మ ప్రాణాలు తీసిందని ఆరోపించారు. పరిస్థితి విషమిస్తున్నప్పటికీ వెంటనే తగిన చికిత్స అందించకుండా ఆలస్యం చేశారని, చివరి క్షణంలో మరో ఆసుపత్రికి పంపడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యంపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గర్భిణీ మృతి ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం కారణం కాదు :** 9నెలల గర్భిణీ మృతి చెందిన ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ గర్భిణి వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి రాకముందునే పేషెంట్ పరిస్థితి సీరియస్ గా ఉందిని,మేము వెంటనే స్పందించి ఆమెకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉందని తెలిసిన వెంటనే శ్వాస కు సంబందించిన వైద్యులను ఆసుపత్రి కి పిలిపించామని తెలిపారు.అయితే పేసెంట్ పరిస్థితి సీరియస్ గా ఉండటంతో ఆదోని హాస్పటల్ కు రెఫర్ చేశామన్నారు. ఆదోనికి వెళ్లుచుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినది మాకు సమాచారం అందిందని,ఆమె మృతికి మేము కారణం కాదని వారు తెలిపారు.




## ప్రభాస్ ఫౌజీ.. రెబల్ స్టార్ పవర్‌ఫుల్ రోల్..!

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఫౌజీ. ఈ మూవీకి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఇందులో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా కనిపించనున్నారని తెలుస్తోంది. నేతాజీ సుభాశ్ చంద్రబోస్ నాయకత్వంలో భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసే పోరాటమే ప్రధానంగా తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రభాస్ ముందుగా బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా పనిచేసి.. ఆ తర్వాత సుభాశ్ చంద్రబోస్ నేతృత్వంలోని ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరుతాడని తెలుస్తోంది. ఇది కేవలం నేతాజీ బయోపిక్ మాత్రమే కాదని.. అంతే కాకుండా ఇండియన్ ఫ్రీడమ్ కోసం పోరాడిన సైనికుల కథను చూపించే చిత్రంగా ఉండనుందని టాక్. ఈ మూవీలో ప్రభాస్ పాత్ర ధైర్య సాహసాలు, త్యాగం, దేశభక్తితో నిండి ఉంటుందని సమాచారం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. ఈ చిత్రాన్ని డిసెంబరు 3న ఫౌజీ విడుదల కానుందని తాజాగా పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఎప్పుడు చూడని లుక్‌లో ప్రభాస్ కనిపించారు. దీంతో అభిమానుల్లో అంచనాలు పెంచేసింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ మూవీ డిసెంబర్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. కాగా.. ప్రభాస్ ఫౌజీతో పాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో స్పిరిట్ చిత్రంలో కనిపించనున్నారు. ఈ మూవీలో త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆ తర్వాత సలార్: పార్ట్ 2, కల్కి 2898 ఏడీ: పార్ట్ 2 సినిమాలు చేస్తున్నారు.

# 10 రోజుల్లో అక్కినేని అఖిల్ 'లెనిన్' రికార్డు వసూళ్లు

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని అఖిల్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహించిన ఈ మూవీలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. జులై 10న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తూ అఖిల్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. లెనిన్ 10 రోజుల సక్సెస్‌ఫుల్ థియాట్రికల్ రన్‌లో వరల్డ్ వైడ్‌గా రూ.88 కోట్లు సాధించింది. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు.

ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకుని ఇవాళ సాయంత్రం లెనిన్ టీం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేయనుంది. ఈవెంట్‌కు అక్కినేని నాగచైతన్య చీఫ్ గెస్ట్‌గా రాబోతున్నాడు. ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మించారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీ రోల్స్‌లో నటించారు. ఈశ్వరీరావ్, బ్రహ్మాజీ, ప్రమోద్ పంజు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్ అందించాడు. లెనిన్ థియాట్రికల్ రన్ తర్వాత జీ5 ఓటీటీ ప్లాట్‌ఫాంలో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది






## అర్థం చేసుకోకుండా కామెంట్స్ చేస్తారు..

### నెట్టింట నెగెటివిటీపై రకుల్ ప్రీత్ సింగ్

తెలుగు, తమిళం, హిందీ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ రకుల్ ప్రీత్ సింగ్. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ అప్పడప్పుడు నెటిజన్లు, అభిమానులతో తన అభిప్రాయాలను షేర్ చేసుకుంటుంది. తాజాగా సోషల్ మీడియాలో పెరుగుతున్న నెగెటివిటీ గురించి మాట్లాడింది. సోషల్ మీడియా అనేది కొందరు జనాలు ముక్కుమొఖం తెలియని అకౌంట్లతో తరచూ కఠిన వ్యాఖ్యలు చేస్తూ నెగెటివిటీని ప్రచారం చేసే హబ్‌లాంటిది. చాలా మంది వ్యక్తులు అజ్ఞాత ప్రొఫైల్స్‌తో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. వారు చేస్తున్నకామెంట్ల ప్రభావం ఎలా ఉంటుందో కనీసం అర్థం చేసుకోరని చెప్పింది. అందరినీ మెప్పించడం అసాధ్యమన్న రకుల్ ప్రీత్ సింగ్ సెలబ్రిటీలు ఆన్‌లైన్‌లో వచ్చే అనవసరమైన ట్రోల్స్, విమర్శల వల్ల తమ ఫోకస్ మార్చుకోకూడదు. నెగెటివిటీని ఎదుర్కొనేందుకు వాటిని పట్టించుకోకుండా వ్యక్తిగత, వృత్తి పరమైన లక్ష్యాలపైన దృష్టి పెట్టడమే ఉత్తమ మార్గమనని చెప్పుకొచ్చింది. ఇండియన్ 2 సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన రకుల్ ప్రీత్ సింగ్.. స్ట్రెయిట్ తెలుగు సినిమా చేయక చాలా కాలమే అవుతుంది. ప్రస్తుతం రణ్ బీర్ కపూర్ నటిస్తోన్న రామాయణలో కీలక పాత్రలో నటిస్తోంది. రకుల్ నటించినర్ాఫ్అర్ాఫ్అట ాబతీ ఔశీష్ట్ర ఇశీ ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఈ భామ నెక్ట్స్ ఇండియన్ 3 చేయాల్సి ఉంది. మరి తెలుగు సినిమాలో ఎప్పుడు కనిపిస్తుందో చూడాలి.


## అల్లు అర్జున్ 'రాకా' టీంలోకి మరో భామ.. ఇంతకీ పాత్ర ఏంటో మరి..?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో 'రాకా' సినిమా వస్తుందని తెలిసిందే. సైన్స్ ఫిక్షన్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మలయాళ నటి ఫెమినా జార్జ్, పంజాబీ నటి నైలా గ్రేవల్ భాగమైనట్టు క్రేజీ అప్‌డేట్స్ వచ్చాయని తెలిసిందే. తాజాగా మరో ఆసక్తికర నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు నటి సిరి హన్మంతు 'రాకా' చిత్రంలో జాయిన్ అయింది. రీసెంట్‌గా జరిగిన ఓ ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. సిరి హన్మంతు చివరగా సీతాపయనంలో మెరవగా.. త్వరలో విడుదల కానున్న ' చెన్నై లవ్ స్టోరీ' లో కూడా సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో ఇంతకీ సిరి హన్మంతు రాకా మూవీలో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ కొనసాగుతోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీని 2027 చివరలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



## 'కొరియన్ కనకరాజు' కొత్త సాంగ్ రిలీజ్

మెగాహీరోల్లో వరుణ్ తేజ్ ఒకడు. ముకుంద, ఫిదా, తొలిప్రేమ, కంచె లాంటి సినిమాలతో కెరీర్ ప్రారంభంలో సమ్‌థింగ్ డిఫరెంట్ అనిపించుకున్నాడు. తర్వాత నుంచి వరసపెట్టి ఫ్లాప్స్ పడ్డాయి. 2019లో వచ్చిన 'గద్దలకొండ గణేశ్' ఓ మాదిరిగా ఆకట్టుకోగా.. తర్వాత వచ్చిన గని, గాండీవదారి అర్జున, ఆపరేషన్ వాలంటైన్, మాట్కా చిత్రాలు ఒకదానిని మించి మరొకటి డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో రెండేళ్లు గ్యాప్ తర్వాత వరుణ్ తేజ్ నుంచి వస్తున్న సినిమా 'కొరియన్ కనకరాజు'. వచ్చే నెల 7న థియేటర్లలో రిలీజ్ కానుంది. వారం క్రితం టీజర్ రిలీజ్ చేయగా పర్లేదనిపించుకుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు 'రసగుమ్మడి' అంటూ ఓ పాట వదిలారు. విలేజ్ స్టైల్లో సాగే మాస్ బీట్‌తో ఉన్న ఈ గీతం కలర్‌ఫుల్‌గా బాగుంది. తమన్ మ్యూజిక్ వినసొంపుగా ఉంది. ఇకపోతే ఈ చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకుడు. రితికా నాయక్ హీరోయిన్.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,